
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి
కొత్తగూడెం
16
బుధవారం 30 ఆగస్టు 2017



'సీతారామ' వేగం పెంచండి

- 'ఆర్‌అండ్‌బీ', నీటిపారుదలశాఖ మంత్రులు తుమ్మల, హరీష్‌రావు
- పంప్‌హౌస్, కాల్వలు, పర్యావరణ అనుమతులపై అధికారులతో హైదరాబాద్‌లో సమీక్ష
- పనులు జరుగుతున్న తీరుపై అసంతృప్తి

7



సీతారామ పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న తుమ్మల, హరీష్‌రావు

విద్యార్థులు కావలెను!



- డిగ్రీలో ఏటికేడు తగ్గుతున్న ప్రవేశాల సంఖ్య
- ఈ ఏడాది మరీ అధ్వానం
- ఇరు జిల్లాల్లో 1000కి పైగా మిగిలిన సీట్లు
- ప్రక్షాళన అవసరముంటున్న అధ్యాపకులు

డిగ్రీకి ఆదరణ తగ్గుతోంది. ఏటా పడిపోతున్న ప్రవేశాల సంఖ్యే ఇందుకు తార్కాణంగా నిలుస్తోంది. ఇరు జిలాల్లోని 13 ప్రభుత్వ, 65 ప్రైవేట్ కళాశాలల్లో ఈఏడాది1000కి పైగా సీట్లు మిగలడం ఆందోళన కలిగిస్తోంది. సంప్రదాయ కోర్సులు.. ఉపాధిపై భరోసా లేకపోవడం.. డిటెన్షన్ విధానం.. ప్రవేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అధ్యాపకులు అంటున్నారు. విద్యార్థులు కూడా ఇంజనీరింగ్, మెడిసిన్‌లో చేరేందుకే మొగ్గు చూపుతున్నారని పేర్కొంటున్నారు. డిగ్రీ విద్యావిధానాన్ని ప్రక్షాళన చేస్తేనే బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు.

\- భద్రాచలం

కేయూ పరిధిలో ఇదీ ప్రవేశాల తీరు

సంవత్సరం	కళాశాలలు	సీట్లు
2014-15	325	85,000
2015-16	315	70,000
2016-17	304	47,000
2017-18	292	43,203



9

• అమ్మకు ఎంత కష్టం!



ఎడ్లబండి పై అనితను ఏడుమెలికల వాగు దాటిస్తున్న దృశ్యం

అడవి బిడ్డల అరణ్యరోదన

- అధ్వానంగా రహదారులు
- వాగులు పొంగితే రాకపోకలు బంద్
- నరకం చూస్తున్న గర్భిణులు
- ఏళ్లుగా ఇదే దుస్థితి
- వంతెనల నిర్మాణంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

16

క్రీడలతో మానసిక ఉల్లాసం

- జిల్లా క్రీడాశాఖాధికారి వెంకట రంగయ్య
- ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం
- హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌కు నివాళులు

11

ఏడాదిలో.. పంచాయతీ..?



- వచ్చే ఏడాది జూలై, ఆగస్టు నాటికి 'స్థానిక' ఎన్నికలు?
- రాష్ట్రంలో మెదటిసారిగా.. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల వినియోగానికి కసరత్తు?
- ఖమ్మంలో నేడు రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి సమీక్ష

వచ్చే ఏడాది ఈ సమయానికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సమరం మొదలు కానుందా..? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. అన్ని కుదిరితే వచ్చే ఏడాది జూలై, ఆగస్టు నాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు ఎన్నికల సంఘం నుంచి ఇప్పటికే ఆదేశాలు రాగా.. రాష్ట్ర ఎన్నికల అధికారి నాగిరెడ్డి బుధవారం ఖమ్మంలో ఇరు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

\- ఆంధ్రజ్యోతి కొత్తగూడెం/ ఖమ్మం కలెక్టరేట్

9



రంగాపురంలో పాఠశాల చిన్నారులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యుడు హరీశ్

ఎట్టకేలకు మత్తు వీడారు

- గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో కదిలిన వైద్యాధికారులు
- రోగులకు పరీక్షలు.. రక్తపూతల సేకరణ

3

ఏకీకృత సర్వీసురూల్స్ అంటే...



బోనకల్: జిల్లా ఎంపిక కమిటీల ద్వారా ఎంపికయిన ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యా యులకు పదోన్నతుల విషయంలో ఒకే సర్వీసు రూల్స్‌ను అమలుచేసే విధానమే ఏకీకృత సర్వీసు రూల్స్. ఈ నిబంధనలపై ప్రభుత్వ పంచాయతీరాజ్ టీచర్ల మధ్య వివాదం 1998నుంచి ప్రారంభ మయింది. విద్యాశాఖ యాజమాన్యం కింద ఉన్న పాఠశాలల్లో పనిచేసే వారిని ప్రభుత్వ టీచర్లగానూ, మండల, జిల్లాపరిషత్తుల పరిధిలో గల పాఠశాలల్లో పనిచేసే వారిని పంచాయతీరాజ్ ఉపాధ్యాయులుగా గుర్తించారు. 1994 వరకు ప్రభుత్వ, పంచాయతీరాజ్ టీచర్ల నియామకాలు వేర్వేరుగా జరిగేవి. 1995నుంచి అన్ని పాఠశాలలకు ఒకే విధం గా డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయ నియామకాలను జరుపుతున్నారు. 371డీ అధికరణం ప్రకారం తమకే పదోన్నతులు ముందుగా ఇవ్వాలని పంచాయతీరాజ్ టీచర్లకు అర్హత లేదని ప్రభుత్వ టీచర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఏకీకృత సర్వీసురూల్స్ అంశానికి ప్రాధాన్యం సంతరించుకుంది.

వినాయక పూజ, ఉపాసన విశిష్టత



ఖమ్మం సాంస్కృతికం: గణపతి పూజ, ఉపాసన విధానాలు చాలా ఉన్నాయి. గణపతి దీక్షను పొంది గణపతియే పరబ్రహ్మం అని... మొట్టమొదటి గాణాపత్యుల ఆధ్వర్యంలో దీక్షను అందుకోవాలి. దీక్షా సంస్కారానంతరం గణపతి మంత్రోపదేశం పొంది, శ్రద్ధగా అనుస్ఠానం చేయాలి. గురు శిష్యులిద్దరూ శుదాత్ములై ఉండి, పరాన్న భోజనం చేయరాదు. త్రికరణశుద్ధిగా బ్రహ్మచర్యాన్ని పాటించాలి. అభ్యక్ష భోజనం నిషిద్ధం. గురుద్రోహి చింతన మనసులోకానీ, కలలో కానీ రారాదు. గణాపత్యంలో ఆరు ముఖ్య భేదాలున్నాయి. మహాగణపతి, హరిద్రా గణపతి, ఉచ్ఛిష్ట గణపతి, స్వర్ణ గణపతి, నవనీత గణపతి, సతాన గణపతుల్ని పూజిస్తారు. ఒక్కో గణపతికీ ప్రత్యేక పూజా విధానాలున్నాయి. తంత్రసారంలో ఈ పూజా విధానాలన్నీ వివరించారు. గణపతిని లింగరూపంలోను, సాలిగ్రామ, యంత్ర, కలశ, విగ్రహ రూపంలోను పూజించే సంప్రదాయం ఉంది. గణపతి సాలగ్రామాలు చాలా అరుదు. తంజావూరు జిల్లాలోని తిరునల్లూరులో గణపతి సాలగ్రామానికి నిత్య పూజలు జరుగుతున్నాయి. దక్షిణ కన్నడ జిల్లాలోని ఉప్పూరులో గణేశ లింగం మరొకటి ఉంది. నిత్య దేవతార్చనలోను, ప ంచాయత తనంలో పూజించే గణపతి ప్రీతీకకు శోణభద్ర గణపతి అని పేరు.

విద్యార్థులు విజయం

సాధిస్తే గర్వపడతా

- హసావత్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ములకలపల్లి



ఇంటర్వ్యూ Interview

- ములకలపల్లి

ప్రభుత్వ కళాశాలల్లో విధ్యనభ్యసించే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మరోశాఖలో తనకు వచ్చిన ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు. తన ఆశయంమేరకు ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోనే ఈ కళాశాల ప్రథమ స్థానంలో నిలువడం గమనార్హం. భావిభారత పౌరులను అత్యంత ఉత్తములుగా తీర్చిదిద్దడంలోనే అనందం ఉందని ఆయన తెలిపారు. 'ఆంధ్రజ్యోతి'తో ఆత్మీయ పలకరింపు విశేషాలు ..

కుటుంబ నేపథ్యం

వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు హసావత్ జాన్లా, చావలి. ఆయన సతీమణి సంగీత కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. కూతురు మనీష ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం, కొడుకు రోహిత్ పదో తరగతి చదువుతున్నారు.

చదువు సాగిందిలా ...

ఐదో తరగతి వరకూ స్వగ్రామమైన కిష్టాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, సమీపంలోని తుంబూరు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆరు, ఏడు తరగుతులను చదివారు. తుంబూరు పాఠశాలలోని గురువు తోటచర్ల వాసుదేవరావు సూచనతో నేరుగా పదో తరగతి రాశారు. కిష్టాపురం నుంచి ప్రతీరోజూ12 కి.మీ. సైకిల్‌పై ప్రయాణిస్తూ సమీప పట్టణమైన సత్తుపల్లిలోని జలగం వెంగళరావు ప్రభుత్వ కళాశాల (జీవీఆర్)లో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా కాలేజీలో పీజీ పట్టా పొందారు.

ఉద్యోగమిలా..

స్నేహితులు సత్యనారాయణ, హన్మంతరావు సహకారంతో 1998లో గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించారు. 1999లో ఫిజిక్స్ లెక్చరర్‌గా ఆదిలాబాద్ జిల్లాలో, తర్వాత ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లిలో ఎనిమిది సంవత్సరాలు విధులు నిర్వహించారు. 2010లో పదోన్నతిపై ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సమయంలో డీఈసీ సభ్యుడిగా మూడేళ్లుగా ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నారు.

వారంలో ఒక్క రోజు.. సైకిల్ సవారీ



బిజీ లైఫ్‌లో ఆరోగ్యమే ప్రధానమంటున్న వైద్యులు, అధికారులు

యువతకు ఆదర్శంగా నిలుస్తున్న బైస్కిల్ రైడర్‌లు

-ఖమ్మం కలెక్టరేట్

'టైమ్ సరిపోలేదు...
కచ్చితంగా నీపనిచేసే వాణ్ని..!
మీ ఇంటికి వద్దామనుకున్నా.. ఈ లోగా వేరే పనితో అటు వెళ్లాల్సి వచ్చింది..!
రోజులో 24 గంటలు కూడా సరిపోవడంలేదు...
ఇంకో రెండు గంటలు ఉంటే బాగుంటుంది..!'


ఇలాంటి మాటలు మీరు ఎప్పుడో ఒకప్పుడు మీ సన్నిహితులతోనో... స్నేహితులతోనూ అనే ఉంటారు.. పని ఒత్తిడి కారణమైతే.. ఉన్న సమయాన్ని ప్రణాళికాయుతంగా వినియోగించుకోవడం మరో కారణం.. మీకున్న సమయాన్ని తగినట్లుగా ప్రణాళిక వేసుకుంటే ఇబ్బందుల నుంచి, ఒత్తిడి నుంచీ తప్పించుకోవచ్చు.. ! అదిగో సరిగ్గా ఇదే మంత్రాన్ని అవలంబిస్తున్నారీ అలుపెరగని అధికారులు.. వైద్యులు....!

వారంతా నిత్యం ఊపిరి సలపని పనిఒత్తిడితో పనిచేస్తారు. ఉదయం విధులకు వస్తే సాయంత్రం ఐదు గంటలకు కూడా భోజనం చేయలేని.. ప్రముఖ వైద్యులు కొందరైతే... మరి కొందరు ప్రభుత్వ ఉద్యోగులు. వారంతా కలిసి ఆలోచించారు.. ఆలోచనకు కార్యరూపంలో పెట్టారు... !

అదే సైక్లింగ్...! వారాంతంలో ఒక రోజు ఖమ్మంలోని పటేల్ స్టేడియం ఎదురుగా సమావేశం అవుతారు. సెలవు రోజుకు ముందే రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని సమాచారాన్ని పంచుకుంటారు. సెలవు రోజు తెల్లవారుజామున నాలుగు గంటలకే అక్కడికి సైకిళ్లతో సహా చేరుకుంటారు. అక్కడి నుంచీ కనీసం 28 నుంచి 30కిలోమీటర్ల దూరం ప్రయాణి స్తారు. సైకిల్ స్వారీ చేసి తమ ఒత్తిడికి చెక్‌పెడుతున్నారు.

ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మహేంద్రకుమార్, కిషన్, గోంగూర వెంకటేశ్వర్లు, రాఘవ, బండి విష్ణు, తో పాటు కార్పొరేటర్ పోట్ల వీరేందర్, ప్రగతి ప్రైడ్ అధినేత చావారాము, సివిల్ సప్లయీస్ డిప్యూటీ తహసీల్దారు రంజిత్‌కుమార్ వీరంతా 15మంది బృందం. వీరంతా ప్రతీ ఆదివారం సైకిల్ సవారీ చేస్తుంటారు.

ఒక్కో సైకిల్‌ను రూ.15వేల నుంచి 26 వేల వరకు ఖరీదు చేసే సైకిళ్లను కొనుగోలు చేశారు. ప్రతీ వారంలో సెలవు రోజు ఖమ్మంనుంచి 30 కిలోమీటర్లు సైక్లింగ్ చేస్తున్నారు. ఆరోగ్యంతో పాటు నిత్యం ఒత్తిడితో పనిచేసే వీరు ఆసక్తితో సైకిల్ స్వారీ చేస్తున్నారు. ప్రతీవారం బృందంగాఖమ్మంనుంచి చుట్టుపక్కన ప్రాంతాలకు వాహ్యాళిగా వెళ్తున్నారు. సైక్లింగ్ వలన కనీసం 400 కెలోరీల శక్తి ఖర్చువతున్నట్లు చెబుతు న్నారు. ఆసక్తిగా చేపట్టిన వీరి సైక్లింగ్ స్వారీ ఇటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు ఇవ్వడంతో పాటు వారికి ఆరోగ్యాన్ని పంచుతుందని వారు 'ఆంధ్రజ్యోతి' తో తమ అనుభవాన్ని పంచుకున్నారు.! సో మీలో కొందరైనా కనీసం వారంలో ఒక్క రోజు సైక్లింగ్ చేపట్టాలని వారు సూచిస్తున్నారు....!





స్కిప్పింగ్.. స్కిప్పింగ్

తాడాటతో ఇంట్లోనే ఆరోగ్యం

ఖమ్మం స్పోర్ట్స్: తాడాటతో చాలా చౌకగా ఆరోగ్యాన్ని పొందొచ్చు. స్కిప్పింగ్‌తో శరీరం మొత్తానికి వ్యాయామం దొరుకుతుంది. అయితే స్కిప్పింగ్ చేసే పద్ధతుల్లో వెరైటీ ఫాలో అయితే ఫలితం రెండింతలుంటుంది. ఈ వెరైటీలు ఏవంటే... 1. మొదట అందరూ చేసే విధంగా రెండు కాళ్లు ఒకేసారి పైకి లేపి ఎగిరే స్కిప్పింగ్. ఈ విధానంలో ఆపకుండా 50 నుంచి 100 చేయాలి. 2. తర్వాత చేతుల్ని క్రిస్‌క్రాస్‌గా ఉంచి, అంతే మొత్తంలో స్కిప్పింగ్ చేయాలి. 3.ఒక కాలు మడిచి రెండో కాలితో స్కిప్పింగ్ చేయాలి. 4. వెనక నుంచి ముందుకు స్కిప్పింగ్ చేయాలి. ఇది కొద్దిగా కష్టమే. కాబట్టి నెమ్మదిగా రివర్స్ స్కిప్పింగ్ చేయాలి. ఇటీవల జాతీయస్థాయిలో కూడా తాడాట పోటీలు నిర్వహిస్తున్నారు. కాబట్టి క్రీడాకారులకు కూడా ఈ స్కిప్పింగ్ పతకాల సాధనకు ఉపయోగపడుతుంది.

ఎట్టకేలకు మత్తువీడారు

- గిరిజన గ్రామాల్లో వైద్యశిబిరాలు
- 'ఆంధ్రజ్యోతి' కథనంతో కదిలిన వైద్యాధికారులు
- రోగులకు పరీక్షలు.. రక్తపూతల సేకరణ

అశ్వారావుపేట రూరల్: వైద్యాధికారులు నిద్రమత్తు వీడారు. గిరిజన గ్రామాలకు వెళ్లారు. వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. జ్వరపీడితులకు చికిత్సలు నిర్వహించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జిల్లాలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారింది. జ్వరాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ కేసులు వెలుగు చూస్తున్నాయి. అయినప్పటికీ వైద్యాధికారులు పట్టించుకోవడంలేదు. ఈక్రమంలో మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో 'జిల్లాకు జ్వరం' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన వైద్యాధికారులు హుటాహుటిన గిరిజన గ్రామాల బాట పట్టారు. అశ్వారావుపేట మండలంలోని గుమ్మడివల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కోయరంగాపురం, వడ్డెర రంగాపురం గ్రామాల్లో శిబిరాలు నిర్వహించారు. మొత్తం 73మందికి పరీక్షలు చేయగా ఎనిమిది మంది జ్వరాలతో బాధపడుతున్నట్లుగా గుర్తించి వారి నుంచి రక్తపూతలు సేకరించారు. పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులను అందించారు. వైద్యులు హరీశ్ గిరిజనులకు వివిధ రకాల పరీక్షలు చేశారు. ఈసందర్భంగా ప్రజలకు వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కలిగించారు. పరిసరాల పరిశుభ్రత ద్వారానే రోగాలు దూరం అవుతాయని వివరించారు. వైద్యశిబిరాల్లో హెల్త్‌సూపర్‌వైజర్ రమణారావు, హెచ్‌వీ దుర్గ, హెల్త్‌అసిస్టెంట్ బాస్కర్, ఏఎన్‌ఎం సావిత్రి, రేవతి పాల్గొన్నారు.


జిల్లాకు జ్వరం!

- వరుస వర్షాలతో పడకేసిన పారిశుధ్య నిర్వహణ
- ప్రబలుతున్న అంటు వ్యాధులు..
- అన్నపురెడ్డిపల్లిలో బాలుడికి డెంగ్యూ లక్షణాలు
- రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

11

'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనం

మినీ లోకం


ఇకనైనా పాఠాలు నేర్చుకోండి!!

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

30లోగా దరఖాస్తు చేసుకోవాలి

న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్

కొత్తగూడెం టౌన్ : తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ మండలి ద్వారా న్యాక్ (ఎన్ఏసీ)లో వివిధ వృత్తులలో 15రోజుల ఉచిత నైపుణ్యతా శిక్షణ ఇస్తున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో ఉచిత భోజనం, సేఫ్టీ యూనిఫాం, రోజుకు రూ.300 ఉపకార వేతనం ఇస్తామని చెప్పారు. జిల్లాలో పని చేస్తున్న 18నుంచి 45సంవత్సరాలలోపు గల కార్మికులు తాపీ మేస్త్రీలు, పేయింటర్లు, ఎలక్ట్రిషియన్‌లుగా పని చేస్తున్న కార్మికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు లేబర్ రిజిస్ట్రేషన్ కార్డు తప్పనిసరి అని, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతోపాటు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ఈనెల 30లోపు స్థానిక రైతర బస్టీలోని కోర్టు ఎదురుగా ఉన్న న్యాక్ సంస్థలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 96765 23565, 97042 80412, 99896 04334 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని వివరించారు. ప్రతీ నెలనెలా ఈ శిక్షణ తరగతులు ఉంటాయని, ఈ అవకాశాన్ని భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

తాలిపేరు ప్రాజెక్టు 10గేట్లు ఎత్తివేత

- 24వేల క్యూసెక్కుల నీరు విడుదల

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: జిల్లాలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో కొత్తగూడెంలోని రోడ్లన్నీ జల మయమయ్యాయి. కొత్తగూడెం, పాల్వంచ తదితర పట్టణాల్లో వర్షం వల్ల రాకపోకలకు అంతరాయం జరిగింది. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు 10గేట్లను ఎత్తివేసి 24, 412 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మూడు అడుగుల వరకు 6గేట్లు పూర్తిస్థాయిలో 4గేట్లు ఎత్తారు. తాలిపేరు ప్రాజెక్టు నీటి మట్టం 71. 70మీటర్ల వరకు ఉంది. ఇంకా ఈ ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 24, 400 క్యూసెక్కుల నీరు వస్తుంది, కుడి,ఎడమ కాలువల ద్వారా 160 క్యూసెక్కుల నీరు వెళ్తుంది. పలు ప్రాంతాల్లోని రహదారులు మోస్తారుగా జలమయంతో ఉన్నాయి. జిల్లాలో పలు మండలాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలి మంచంపట్టారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ DAILY

బిజినెస్ అవకాశం

★ ఇంట్లో Gas వాడే ప్రతి కుటుంబానికి వారంవారం జీవితాంత ఆదాయం పొందే అవకాశం. నెట్‌వర్క్ లీడర్స్, మహిళలు, LIC,సహార ఏజెంట్స్, RMP,రిటైర్డ్ ఎంప్లాయిస్ మార్కెటింగ్ రంగంలో అనుభవం గల వారికి మంచి అవకాశం.Cont: 9849607339

AJW-395983

మా చిత్రంలో మీకు నటించే అవకాశం

●శ్రీకాంత్, అలీ చిత్రాలకు దర్శకత్వం వహించిన ప్రొఫెషనల్ దర్శకుడితో శ్రీ ఉపేందర క్రియేషన్స్‌పై భారీ వ్యయంతో నిర్మిస్తున్న క్రైమ్, హర్రర్, యాక్షన్ మూవీ Sep 19 నుండి రెగ్యులర్ షూటింగ్ కొత్తవారికి నటించే అవకాశం HYD ఫోన్:9951653503, వాట్సాప్: 8143198619 AJH-11939

WALK IN INTERVIEWS

★ పవర్ సొల్యూషన్ కంపెనీలో EEE ఇంజనీర్స్‌కి 1,2,3 తేదీలలో ఇంటర్వ్యూస్ జరుగును. Apply Freshers & 1&2 Years Experience Persons ఆసక్తి ఉన్న ఇంజనీర్స్ సంప్రదించగలరు. Add: 100 Feet Road Opposite Syamala Grand A/c, Function Hall, Hanamkonda. Cont: 7032969756, 7997997165

AJW-404960

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు. - మేనేజర్

ప్రకటనల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు

BHADRACHALAM 9985411347

KOTHAGUDEM 9985401698 9985400885

KHAMMAM 9985406151 9985411337

01.07.2017 నుండి ప్రతి ప్రకటనపై GST (Goods and Services Tax) వర్తిస్తుంది

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

తొర్రూరు: మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం రాత్రి బైక్ వేగంగా ఢీకొట్టడంతో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మాచర్ల వెంకటేశ్వర్లు (56) సోమవారం తొర్రూరులోని బంధువుల ఇంటికి వచ్చాడు. పెట్రోల్ బంకు సమీపంలో రోడ్డు దాటుతుండగా వరంగల్ వైపు వేగంగా వచ్చిన బైక్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు.

పత్తిపంట ధ్వంసం: కేసు నమోదు

జూలూరుపాడు: జూలూరుపాడు గ్రామానికి చెందిన ముదిగొండ సత్యం చెందిన పత్తిపంటను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. సంఘటన పై మంగళవారం జూలూరుపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జూలూరుపాడు ఆయనకు 27కుంటల భూమి ఉంది. ఆ భూమిలో పత్తిపంటను సాగు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి పంటను ధ్వంసం చేశారు. మంగళవారం సత్యం చేను వద్దకు వెళ్లగా ఈ విషయాన్ని గుర్తించారు. కారేపల్లి మండలం గొంపలగూడెం గ్రామానికి చెందిన ముదిగొండ రాముకు తమకు గతంలో భూ వివాదం ఉందని అతనే పంటను ధ్వంసం చేసినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. ఈ మేరకు బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సుమారు రూ.50వేల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ఎస్ఐ కేసు నమోదు చేశారు.

మైనర్ వివాహాన్ని అడ్డుకున్న అంగన్‌వాడీ టీచర్లు

అశ్వారావుపేట: బాలికకు వివాహం జరిపే ప్రయత్నాన్ని అంగన్‌వాడీ టీచర్లు అడ్డుకున్నారు. ఈ సంఘటన మంగళవారం మండల పరిధిలోని తిరుమలకుంట కాలనీలో జరిగింది. ఈ కాలనీలో 20 కుటుంబాలు మధ్యప్రదేశ్‌నుంచి 15 సంవత్సరాల క్రితం వలస వచ్చాయి. వారిలో కూరం రాంబాబు, సోమమ్మ దంపతుల కుమార్తె 12సంవత్సరాల కన్నమ్మకు(6వ తరగతి) వివాహం చేయ తలపెట్టారు. ఈ బాలికను వివాహం చేసుకునేందుకు మంగళవారం చర్లమండలం క్రాంతిపురం గ్రామానికి చెందిన యువకుడితో వివాహం చేసేందుకు తిరుమలకుంటకు బంధు మిత్రులతో కలసి వచ్చారు. దీనిని గమనించిన అంగన్‌వాడీ టీచర్లు శ్రీనివాసమ్మ, సత్యావతి, వాణి ఆ వివాహాన్ని అడ్డుకున్నారు. బాల్యవివాహం చేయడం నేరమని చెప్పే ప్రయత్నం చేయబోయారు. దీంతో వివాహానికి వచ్చిన ఇరువర్గాల వారు వీరితో వాగ్వాదానికి దిగారు. దీంతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సర్పంచ్ రామలక్ష్మయ్యకు సమాచారాన్ని అందించారు. బాల్యవివాహం చేస్తే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని, 18సంవత్సరాలు పూర్తి అయ్యాక వివాహం చేసుకోవాలని అందరికి నచ్చజెప్పి కౌన్సెలింగ్ చేశారు. వీరితో పాటు ఎంపీటీసీ మొడియం తిరుపతమ్మ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వరరావు, మరికొంత మంది గ్రామస్థులు నచ్చజెప్పి పంపారు. బాలికను అవసరమైతే హాస్టల్ ఉంచి చదువు చెప్పిస్తామని, ఐసీడీఎస్ బాధ్యతలు తీసుకుంటుందని, వివాహం చేయడానికి వీలులేదని హెచ్చరించారు. దీంతో పెళ్లికి వచ్చినవారు వెనుదిరిగారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

ICICI బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

[illegible] సెప్టెంబర్ 08, 2017న, [illegible]

[illegible]	[illegible]
[illegible]	
070305008231	[illegible]
070305008401	[illegible]
070305009957	[illegible]
070305009726	[illegible]
070305009965	[illegible]
[illegible]	
068405003117	[illegible]
068405003840	[illegible]
068405003822	[illegible]
[illegible]	
130805003234	[illegible]
శాఖ పేరు : కొత్తగూడెం	
068505006098	[illegible]
068505006137	[illegible]
068505006104	[illegible]
068505006129	[illegible]

[illegible]	[illegible]
068505006116	[illegible]
[illegible]	
092105012708	[illegible]
092105007833	[illegible]
092105012758	[illegible]
092105005886	[illegible]
092105016616	[illegible]
092105016498	[illegible]
092105007340	[illegible]
092105016433	[illegible]
092105012569	[illegible]
092105016807	[illegible]
092105011292	[illegible]
092105016323	[illegible]
092105012971	[illegible]

[illegible]	[illegible]
092105013233	[illegible]
092105014428	[illegible]
092105013413	[illegible]
092105013426	[illegible]
092105016584	[illegible]
092105016334	[illegible]
092105016473	[illegible]
092105016504	[illegible]
092105016645	[illegible]
092105016651	[illegible]
092105016700	[illegible]
092105016748	[illegible]
[illegible]	
020105007332, 020105007333, 020105007348	[illegible]
020105007805	[illegible]
[illegible]	
092205003818	[illegible]

సెప్టెంబర్ 08, 2017న, మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య https://gold.samil.in ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. [illegible]

తేది: 29.08.2017
ప్రదేశం: ఖమ్మం, వరంగల్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

డీపీహెచ్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా మోహన్‌రావు



మణుగూరు రూరల్: దళితహక్కుల పోరాట సమితి (డీపీహెచ్ఎస్) జిల్లా అధ్యక్షుడిగా జంగం మోహన్‌రావు ఎన్నికయ్యారు. కొత్తగూడెంలో జరిగిన జిల్లా మహాసభలో ఈ ఎన్నిక జరిగిందని మోహన్‌రావు తెలిపారు. అధ్యక్షుడిగా ఎంపిక చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, రాష్ట్ర నాయకులు అయోధ్యలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — అర్జున్‌రెడ్డి
- సీతారామ — ఆనందోబ్రహ్మ

బూర్గంపాడు మండల అధికారుల సమాచారం

తహసీల్దారు	: 9701346978
ఎంపీడీవో	: 9440906945
ఎంఈవో	: 9848483340
పాల్వంచ సీఐ	: 9440795373
ఎక్సైజు సీఐ	: 9440902683
ఎస్సై	: 9440795316
సీడీపీవో	: 7095556815
వ్యవసాయాధికారి	: 7288894257
విద్యుత్తు ఏఈ	: 9440811565
అటవీశాఖ డిప్యూటీ రేంజర్	: 9000103291
ఈజీఎస్ ఏపీవో	: 7095502039
మండల ఏఈ	: 9440766147
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	: 7995660302

ఐదో రోజు అన్నదానాలు..

● వైభవంగా పూజలు ● దీపాలతో శివలింగాకృతి

మణుగూరు రూరల్: వినాయక చవితి సందర్భంగా నిర్వహించే నవరాత్రోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన మంగళవారం పలు మండపాల వద్ద అన్నదానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు.. దీపాలతో శివలింగాకృతిని ఏర్పాటుచేశారు. మేదరబస్తి ప్రాంతంలోని గణేష్ మండపం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సతీమణి పాయం ప్రమీల పాల్గొన్నారు. ఆదర్శనగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక మం డపం వద్ద ఆ ప్రాంత మహిళలు ఓంకారం, శివలింగాకారంలో దీపాలను వెలిగించారు. సుందరయ్యనగర్ శ్రీ కృష్ణ ధ్యానమందిరంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపతి ఏక నామ జపం చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఓం గం గణపతియేనమః అనే ఏక నామ జపం రాత్రి 9 గంటల వరకు సాగింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు నెట్టెం రాధకృష్ణ మాట్లాడుతూ.. ప్రతి రోజు ఒక గణపతి మండపంలో గీతా పారాయణం, శ్రీ విష్ణు సహస్ర నామాపారాయణం, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సమితి సభ్యులు రామూర్తి, రామారావు, విజయలక్ష్మి, పి.విజయలక్ష్మి, సునీత, అన్నపూర్ణదేవి పాల్గొన్నారు.

గుండాలలో...

గుండాల: నవరాత్రుల సందర్భంగా వినాయకుడి మండపాల వద్ద నిర్వహకులు అన్నదానం నిర్వహించారు. గుండాలలోని సుభాస్‌నగర్ మండపం వద్ద గుండాల సర్పంచ్ కొమరం శాంతయ్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుండాలకు చెందిన పల్లెపు శ్రీను అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యురాలు నాగశశి, నిర్వాహకులు ఆవుల వెంకన్న, కోడూరి శ్యాం, మధు, ఆవుల శ్రీను, వాసం సమ్మయ్య, తీగల సురేష్, పాలకుర్తి శేఖర్, బోస్కయ్య తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు అన్నదానంలో ఎమ్మెల్యే సతీమణి



దీపాలతో శివలింగాకృతి



ఏకనామ జపం చేస్తున్న మహిళలు



గుండాలలో అన్నదానం

సింగరేణి ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ



మొక్కలను పంపిణీ చేస్తున్నఎస్వో టు సీజీఎం

మణుగూరు: స్వచ్ఛ పక్వాడాలో భాగంగా సింగరేణి మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో మంగళవారం కొత్త పద్మాపురం గ్రామంలో ఎస్వోటు జీఎం పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు రేవు సీతారాం, ఉషశ్రీ, నవీన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలి'

మణుగూరు: వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దుర్గ్యాల సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఎస్సీ బాలికలు, బిసి బాలుర వసతి గృహాలకు పక్కా భవనాలు లేక చాలీచాలని గదుల్లో విద్యాబోధన చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలన్నారు. అనంతరం అధ్యక్షుడిగా పవన్ కళ్యాణ్, కార్యదర్శిగా కళ్యాణ్‌ను ఎన్నుకున్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

మణుగూరు: మండలంలోని సాంబాయిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండీ వాజిద్ మాట్లాడుతూ.. ఒలంపిక్స్‌లో హాకీ ఆటలో భారతదేశానికి మూడుసార్లు గోల్డ్‌మెడల్‌ను సాధించి ప్రపంచంలో దేశ ఖ్యాతిని చాటిన గొప్ప క్రీడాకరుడు ధ్యాన్‌చంద్ అని అన్నారు. క్రీడ ల వలన మానసిక, శారీరక వికాసంతోపా టు స్నేహ బంధాలు ఏర్పడుతాయన్నారు. అనంతరం క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పీఈటీ అనీల్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

పెన్షన్ కోసం బ్యాంకుల వద్ద వృద్ధుల పాట్లు



పెన్షను కోసం నిరీక్షిస్తున్న వృద్ధులు

కరకగూడెం: పెన్షన్ కోసం మండలంలో వృద్ధులు అనేక అవస్థలు పడుతున్నారు. బ్యాంకులకు మూడు రోజులపాటు సెలవు రావడంతో... ఈ అవస్థలు మరీ ఎక్కువయ్యాయి. కరకగూడెంలో ఏపీజీవీబీ బ్యాంకు ఒక్కటే ఉన్నందున సోమవారం మంగళవారం పెన్షన్ తీసుకునేందుకు వృద్ధులు, వికలాంగులు బ్యాంకు వద్ద ఉదయం నుంచి పడిగాపులు కాస్తున్నారు. గంటల తరబడి నిలబడలేక వృద్ధులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తమ అవస్థలు చూసైనా.. బ్యాంకుల వద్ద పెన్షన్ ఇచ్చేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే

పినపాక: గణేష్ నిమజ్జనాలను భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని టి.కొత్తగూడెం గ్రామంలో వినాయక మండపం వద్ద నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించా ఎమ్మెల్యే పాయం హాజరై ప్రత్యేక పూజలు జరిపి అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాసుబాబు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, నాయకులు వెంకటేశ్వరరావు, నాగభూషణం, సత్తిబాబు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

చెక్కుల పంపిణీ

అశ్వాపురం: అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

365 రోజులు 24గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో.... ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
K. Ramashankara Chary — Kothagudem, Chandrugonda, Anapureddypale, Chunchupalle, Laxmidevipalli, Julurpadu — 9985447761
Palvoncha (S.R), Palvoncha, Old Palvancha, KTPS Colony, Tekulapily — 9010479313
L. Devindhar (S.R), Yld Town, Kamipally, Karipally, Gundala — 9985443063
K. Rambabu (A.C.O), Bhadradri Kothagudem Dist — 9985448412
M. Narasimha Rao (C.O) Bhadradri Kothagudem Dist — 9985411357
M.V. SURYANARAYANA Circulation Manager Khammam — 9985411350

కళ్లకు గంతలతో జీఎస్పీ నిరసన

భద్రాచలంటౌన్: కళ్లకు గంతలతో గోండ్వాన సంక్షేమపరిషత్ (జీఎస్పీ) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఐటీడీఏ ఎదుట కొనసాగుతున్న దీక్షలు మంగళవారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జీవీఎస్పీ కార్యకర్తలు కళ్లకు గంతలతోనిరసన వ్యక్తం చేశారు. దీక్షా శిబిరంలో జీఎస్పీ రాష్ట్ర కన్వీనరు సోందె వీరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీత, కవిత, జయకుమారి, రమ్య, అన్నపూర్ణ, లలితాకుమారి, చిలకమ్మ, సురేష్, ప్రభాకర్, చందు పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

భద్రాచలం అధికారుల సమాచారం

ఐటీడీఏ పీవో	9490957005
డీఎఫ్‌వో	9440810081
ఆర్డీవో	9849906091
దేవస్థానం ఈవో	9491000638
దేవస్థానం ఏఈవో	7660007676
దేవస్థానం డీఈ	7660007686
సీఆర్‌వో	7660007671
టీటీడీ	7660007674
డీఎస్పీ	9440795319
సీఐ	9440795320
ఎస్సై	9440795323
ట్రాఫిక్ ఎస్సై	9912785527
ఆసుపత్రి సూపరింటెండెంట్	8008553204
డీఎల్‌పీవో	9985179613
తహసీల్దారు	9849906089
ఎంపీడీవో	9440906953
ఎంఈవో	7396210552
పీఆర్ ఈఈ	9949995348
పీఆర్ డీఈ	9440303549
ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ	9491891268
ట్రాన్స్‌కో డీఈ	9440811508
ట్రాన్‌కో ఏడీఈ	9440811534
ట్రాన్స్‌కో ఏఈ	9440811553
ఫోర్‌మెన్	9493546483
లైన్ ఇన్‌స్పెక్టర్	9493546484
ఫ్యూజ్ ఆఫ్ కాల్	9491075330
ఆర్టీసీ డీఎం	9959225960
ఆర్టీసీ ఎంక్వైరీ	9959225987
పంచాయతీ కార్యదర్శి	9642324789

భద్రాద్రిలో ట్రా'ఫికర్'



రహదారిపై వాహనాలను నిలిపి.. అన్‌లోడింగ్ చేస్తున్న దృశ్యం

● యథేచ్ఛగా భారీ వాహనాల ప్రవేశం ● ప్రజల అవస్థలు ● పట్టించుకోని అధికారులు

భద్రాచలం: భద్రాచలంలో ట్రాఫిక్ అవస్థలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. పట్టణం నడి మధ్యలో ఉన్న మార్కెట్‌లో ఈ సమస్య అధికంగా ఉంది. ఉదయం సమయంలో భారీ లోడ్లతో ఉన్న లారీలను మార్కెట్ మధ్యలో నిలిపి గంటల తరబడి అన్‌లోడ్ చేస్తుంటారు. దీంతో ఈ రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, ఉదయం సమయంలో పనులకు వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో మార్కెట్‌లో ట్రాఫిక్ నియంత్రణకు అప్పటి సబ్ కలెక్టర్ నటరాజన్ గుల్జార్ నియమ నిబంధనలు రూపొందించి అమలు చేసినా ఇటీవల కాలంలో ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం కారణంగా లారీలు ఎప్పుడు పడితే అప్పుడు మార్కెట్‌లోకి ప్రవేశించి కూరగాయలు అన్‌లోడ్ చేస్తుండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పట్టణంలోని బ్యాంకు వీధిలో ద్విచక్ర వాహన పార్కింగ్ క్రమబద్దంగా లేకపోవడం, భారీ వాహనాలను సైతం ఈ మార్గంలో తిరుగుతుండటంతో అనేక సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోతోంది. దీంతో పాదచారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అలాగే రామా మెడికల్ ఏరియా, యుబీ రోడ్డు, మసీదు రోడ్డు, ఇందిరా మార్కెట్ ఏరియాల్లో ఉన్న దుకాణాలకు సంబం.



రోడ్డుపై అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలు

దించిన సరుకులను ట్రాన్స్‌పోర్టు లారీలు ఉదయం 10 గంటలు తరువాత నుంచి అన్‌లోడ్ చేస్తుంటారు. దీంతో ఈ మార్గాల్లో వెళ్లే వాహనాల కారణంగా ప్రతి రోజు ట్రాఫిక్ జామ్ అవుతోంది. ముఖ్యంగా తాతగుడి సెంటర్లో ఉన్న ఇనుప సామాన్ల దుకాణాలకు సంబంధించిన సామాగ్రిని అన్‌లోడు చేసే సమయంలో పలు మార్లు స్వల్ప రోడ్డు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి. ఇక్కడ సమస్యపై పోలీసు అధికారులు దృష్టిసారించకుంటే పరిస్థితి తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల ప్రేక్షక పాత్ర..

భద్రాచలంలో ట్రాఫిక్ పోలీసులంటే కేవలం వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, పోలీసు శాఖ నిర్దేశించిన మేరకు చలాన్ల రూపంలో నగదు వసూలు చేసేందుకే పరిమితమవుతున్నారనే విమర్శలున్నాయి. రోజు రోజుకూ పట్టణంలో పెరిగిపోతున్న ట్రాఫిక్‌ను నియంత్రించే విధానాలపై దృష్టి సారించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ అంటే అంబేద్కర్ సెంటర్లో డ్యూటీ సమయంలో సిగ్నల్స్ వ్యవస్థ ద్వారా వాహన రాకపోకల నియంత్రణ, పట్టణంలోని పలు కూడళ్ల వద్ద కూర్చోవడానికే ట్రాఫిక్ పోలీసులు పరి మితమవుతున్నారన్న ఆరోపణలున్నాయి. బ్యాంక్ వీధి, మార్కెట్ సెంటర్, రామా మె డికల్ ఏరియా, ఇందిరా మార్కెట్ పరిసరాల్లో నిత్యం లారీలు నిలిపివేస్తుండటంతో ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని ప్రజలు ఎన్నిసార్లు పోలీసు శాఖను కోరినా ఫలితం ఉండటం లేదు. భారీ వాహనాల ప్రవేశానికి ఒక సమయం కేటాయిస్తే తప్ప ట్రా'ఫికర్' తీరదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇష్టానుసారం భారీ వాహనాలను తీసుకొచ్చి.. రోడ్ల మధ్యలో నిలిపివేస్తుండటంతో.. ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఇకనైనా ట్రాఫిక్ పోలీసులు భద్రాచలంలో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇందుకు ప్రణాళిక రూపొందించి.. అమలుచేయాలని కోరుతున్నారు.

సజీవమైన వ్యవహారిక భాషే తెలుగు

● ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

భద్రాచలంటౌన్: సజీవమైన వ్యవహారిక భాషే తెలుగు అని ప్రముఖ కవి, విమర్శకులు మండవ సుబ్బారావు అన్నారు. మంగళవారం భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాడంబరమైన సరళసుందరమైన పదజాలం వ్యవహారిక భాషలోనే ఉంటుందన్నారు. అసలు తెలుగు భాష సౌందర్యం వ్యవహారిక భాషలోనే ఉంటుందని, ఇదే ఆయువు పట్టు అని అన్నారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నంద్రుగోపి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భాష స్పృహను పెంపొందించుకొని తెలుగు భాష పట్ల పెంపొందించుకోవాలని అన్నారు. తెలుగు భాష యొక్క గొప్పతనంను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకురాలు డా. బి. స్వరూప, తెలుగు అధ్యాపకులు ఐ.కిరణ్‌కుమార్, డా. జె.తిరుపతయ్య, సీతారాములు, ఆంగ్లఅధ్యాపకులు బంగారి, ఎన్వీవీ శర్మ, వాణిజ్యశాస్త్ర విభాగం నుంచి చెన్నారావు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ డా. గోపి

దొంగ పరార్

దుమ్ముగూడెం: వాహనాల దొంగగా అనుమానిస్తున్న ఓ వ్యక్తి పోలీసుకానిస్టేబుల్ చేతికి చిక్కకుండా పారిపోయిన సంఘటన మంగళవారం లక్ష్మీనగరంలో జరిగింది. ద్విచక్రవాహనానికి స్టిక్కరింగ్ చేయించడానికి వచ్చిన ఒక వ్యక్తిని అనుమానించిన కానిస్టేబుల్ పట్టుకునేందుకు ప్రయత్నించగా.. సమీప పొలాల్లోకి అడ్డంగా పరుగు లంకించుకొని పారిపోయాడు. కొంతదూరం వెంటాడినా ప్రయోజనం కనిపించకపోవడంతో స్టిక్కరింగ్ చేయించడానికి తీసుకొచ్చిన ద్విచక్ర వాహనాన్ని పోలీసుస్టేషనుకు తరలించారు. ఈ విషయమై ఎస్ఐ బాలకృష్ణను వివరణ కోరగా.....మండలంలోని పైడిగూడెంకు చెందిన వాహన దొంగ కావచ్చునన్న అనుమానాన్ని వ్యక్తపరిచారు.

రేపు పాఠశాలల స్థాయి క్రీడాకారుల ఎంపిక

భద్రాచలంటౌన్: భద్రాచలం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక గురువారం నన్నపనేని మోహన్ జడ్పీ పాఠశాలలో జరుగుతుందని క్రీడల కన్వీనరు, హెచ్ఎం ఆర్ఎస్ బాలాజీరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ ఆటల్లో అండర్-14, అండర్-17 విభాగాలుగా ఎంపికలు జరుగుతాయని తెలిపారు. అండర్-14లో ఆడే విద్యార్థులు ఆరు, ఏడు, ఎనిమిదవ తరగతులు చదువుతూ 2004 జనవరి 1 తరువాత జన్మించి ఉండాలన్నారు. అండర్-17కు ఆడే విద్యార్థులు తొమ్మిది, పది తరగతులు చదువుతూ 2001లో జన్మించి ఉండాలని అన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రదర్శన

అశ్వాపురం: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరుతూ మంగళవారం మండలంలోని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దారు విజయ్‌కుకుమార్‌కు వినతపత్రం అందజేశారు. సెప్టెంబరు ఒకటిన ఉద్యోగులందరు క్యాజువల్ లీవులో జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రాజశేఖర్, కోట్ల శ్రీకాంత్, కనకలక్ష్మి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

భద్రాచలంటౌన్: పట్టణంలోని జీయర్‌మఠంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా దోసపాటి రాము, కార్యదర్శిగా గాదె మాధవరెడ్డి, కోశాధికారిగా బీవీ కృష్ణమోహన్ ఎన్నికయ్యారు. ముఖ్య అతిథులు దారా కృష్ణారావు, సీహెచ్‌వీ శివ ప్రసాద్ నూతన కార్యవర్గాన్ని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ హరిబాబు, జోన్ చైర్‌పర్సన్ గాజుల రమేష్‌బాబు, మాస్టర్ ఆఫ్ సర్మనీ వీధుల రాంబాబు, నర్సింహారావు, ప్రోగ్రాం చైర్మన్ చావా లక్ష్మీనారాయణ, జీఎస్ శంకర్‌రావు, జగదీష్, ప్రసాద్, దుర్గా ప్రసాద్, పి.సత్యనారాయణ, సోమశేఖర్, డా. ఎస్.ఎల్.కాంతారావు, డాక్టర్ సుదర్శనరావు, డా. జయభారతి, కమలా రాజశేఖర్, వైదేహి, స్వర్ణశ్రీ, లక్ష్మి, పద్మశ్రీ, భూపతిరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పలకల పంపిణీ

దుమ్ముగూడెం: మండలంలోని పలు ప్రభుత్వపాఠశాలలతోబాటు అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులకు రోటరీ క్లబ్ అధ్యక్షుడు శంకరరెడ్డి మంగళవారం పలకలు అందజేశారు. మందపాటి వినయ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి రమణ, ఎంపీటీసీ రమణ, పూర్వ రోటరీక్లబ్ అధ్యక్షుడు సుధాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై బురద... నాటు వేసిన విద్యార్థిని



నాటువేసి నిరసన తెలుపుతున్న విద్యార్థిని

కరకగూడెం: ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల రహదారులు బురదమయంగా మారాయి. మండల పరిధిలోని భట్టుపల్లి గ్రామంలోని రహదారి బురదమయంగా మారడంతో.. ఓ విద్యార్థిని నాట్లు వేసి.. నిరసన తెలిపింది.

విచారణలో హైడ్రామా!

- ‘పైసల వసూల్’ విచారణ పక్కతోవ
- ముడుపులిచ్చామని వాంగ్మూలమిచ్చిన గిరిజనులు

దుమ్ముగూడెం: ‘ఆంధ్రజ్యోతి’లో ప్రచురితమైన పైసల వసూలు కథనంపై మంగళవారం రెవెన్యూ అధికారులు సింగారం గ్రామపంచాయతీ వద్ద విచారణ జరిపారు. మ్యుటేషన్లు, సాదాబైనామాల పేరిట తూరుబాక వీఆర్‌ఓ రమేష్ రూ. 50వేలకు పైగా ముడుపులు వసూలు చేశారని సింగారం గిరిజనులు ఆరోపించిన విషయం తెలిసిందే.నిష్పాక్షికంగా విచారణ జరపాల్సిన అధికారులు దాన్ని పక్కతోవ పట్టించే యత్నాలు చేశారని బాధిత గిరిజనులు ఆరోపించారు.విచారణ ఆద్యంతం వీఆర్‌ఓను వెనకేసుకొచ్చేందుకు శతధా ప్రయత్నించారని చెబుతున్నారు. విలేకరికి ఈవిషయాలు ఎందుకు చెప్పారు, ఏద్తెనా ఉంటే తహసీల్దార్‌గారికి రహస్యంగా చెప్పొచ్చుకదా, ఎప్పుడైనా పనులు చేయాల్సింది మేమే అంటూ కొందరు గిరిజనులను హెచ్చరించినట్లు ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే విచారణకు బాధితులెవరూ హాజరవకుండా ఉండేలా సోమవారం సాయంత్రమే స్థానిక రాజకీయ నాయకుడి సహకారంతో తీవ్రంగా ప్రయత్నించారు. ఐనప్పటికీ బాధితులంతా ముడుపుల వాస్తవాలన్నింటినీ ఏకరువుపెట్టారు. నూపా శీతయ్య రూ.ఐదువేలు, బుద్దుల రత్తమ్మ మూడువేలు, బద్దుల సీతమ్మ రెండు వేలు, సరియం కన్నయ్య ఐదువేలు వీఆర్‌ఓ రమేష్‌కు ఇచ్చినట్లు వాంగ్మూలం ఇచ్చారు.

మరికొందరి వివరాల నమోదుకు నిరాకరణ

డబ్బులు ఇచ్చామని మరికొందరు స్వయంగా విచారణ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వాటిని నమోదు చేయడానికి వారు నిరాకరించారు. అధికారులను బాధిత గిరిజనులు గట్టిగా ప్రశ్నించినా ప్రయోజనం శూన్యం. కొద్ది మంది వివరాలు చాలని, అందరివీ అవసరం లేదని విచారణ అధికారులు అనడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు.విచారణలో ఆర్‌ఐలు ఆనంద్, మల్లయ్య, వీఆర్‌ఓ సూర్యారావు ఉన్నారు.



విచారణ నిర్వహిస్తున్న అధికారులు

అవసరం లేనిచోట విచారణ

ముడుపులపై ఫిర్యాదు చేసిన గిరిజనులంతా కలసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఐతే ఎటువంటి ఫిర్యాదులు చేయని వారివద్దకు వెళ్లి విచారణ అధికారులు వీఆర్‌వోకు అనుకూలంగా వాంగ్మూలాన్ని తీసుకున్నట్లు తెలిసింది. అలాగే మ్యుటేషన్ విచారణ పేరిట నూప రమేష్ అనే వ్యక్తికి తెలియకుండా అతడి వాంగ్మూలాన్ని తీసుకున్నట్లు సమాచారం. ఫిర్యాదు చేయని ఆరుగురు గిరిజనుల నుంచి వీఆర్‌ఓ ఎటువంటి ముడుపులు తీసుకోలేదని వాంగ్మూలాన్ని తీసుకున్నారనే ఆరోపణలున్నాయి.

విచారణ ఏకపక్షం కాదు

విచారణ ఏకపక్షంగా జరగలేదని విచారణాధికారి ఆనంద్ తెలిపారు. ఫిర్యాదుదారులతోపాటు గ్రామంలో మరికొందరి వద్ద వాంగ్మూలాన్ని తీసుకున్నామని చెప్పారు. నివేదిక తయారీలో ఉన్నామని బుధవారం తహసీల్దార్‌కు సమర్పిస్తామని తెలిపారు.

యువకుడి విషాదాంతం

- పొట్టకూటికోసం వెళ్లి కన్నుమూత
- మహారాష్ట్రలో ఆచూకీ లభ్యం
- నిర్ధారించిన పోలీసులు
- 20రోజులక్రితం కూలిపనులకు తీసుకెళ్లిన స్థానికులు





రోదిస్తున్న కుటుంబసభ్యులు, ఇన్‌సెట్‌లో సతీష్ (ఫైల్)

ములకలపల్లి: ఇటీవల అదృశ్యమైన సంగెం సతీష్ (27) మృతి చెందాడు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలోని చర్చి ఏరియాలో ఆయన నివసిస్తున్నాడు. ఇదే పంచాయతీలోని రాజుపేటకు చెందిన బండారి రవి, తిరుపతయ్య కూలీ పని నిమిత్తం ఈ నెల 7న మహారాష్ట్రలోని సోలాపూర్‌కు పంపారు. అప్పటి నుంచి ఆచూకీ లేకుండా పోయాడు. దీంతో సోమవారం మృతుడి కుటుంబ సభ్యులు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో తమ కొడుకు ఆచూకీ తెలపాలంటూ పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. పత్రికల్లో వెలువడిన కథనాల మేరకు స్థానిక పోలీసులు స్పందించారు. మహారాష్ట్రలోని సోలాపూర్ నుంచి తప్పిపోయిన సతీష్ ఈనెల 22న సింగిడి జిల్లా, గుర్తాండ్ గ్రామంలోని బస్టాండ్‌లో మృతిచెందినట్లు ఎస్‌ఐ రవీందర్ వెల్లడించారు. కేసు విచారణలో భాగంగా మహారాష్ట్ర పోలీసులను సంప్రదించగా గుర్తాండ్‌లోని పోలీసు స్టేషన్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు కేసు నమోదైనట్లుగా గుర్తించామన్నారు. మృతదేహం వద్ద లభించిన ఆధారాలతో సతీష్ మృతదేహంగా పరిగణించి మృతదేహాన్ని ఇక్కడకు రప్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

‘రవి, తిరుపతయ్యపై చర్యలు తీసుకోవాలి’

ఉపాధి చూపిస్తామని తన కొడుకును తీసుకెళ్లిన బండారి రవి, తిరుపతయ్యలు తన కొడుకును పొట్టన పెట్టుకున్నారని మృతుడి తల్లి జానకమ్మ బోరున విలపిస్తోంది. సతీష్‌కు చదువులేదని, లోక జ్ఞానం కూడా తెలియదని ఇప్పటి వరకు ఊరు విడిచి ఎక్కడికి వెళ్లలేదన్నారు. అలాంటి తన కొడుకును దేశం కానీ దేశం పనికి తీసుకెళ్లి అతడి మృతికి కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తన కొడుకు మృతదేహాన్ని వెంటనే ఇంటికి చేర్చాలని ఆమె వేడుకుంటుంది.

ప్రాణం తీసిన ఘర్షణ

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కొత్తగూడెం క్రైం: చిన్నపాటి ఘర్షణ ఓ వ్యక్తి ప్రాణాన్ని బలిగొంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. చుంచుపల్లి ఎస్‌ఐ వరుణ్‌ప్రసాద్ వివరాల ప్రకారం.. చుంచుపల్లి మండల పరిధిలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన బానోతు రవితేజ (25) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. భార్య, కుమారుడు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలో రవితేజ భార్య పుట్టింటికి వెళ్లి మూడు సంవత్సరాలైంది. శనివారం రాత్రి మద్యంతాగిన రవితేజ స్థానికులైన బండారి కృష్ణ, అతడి భార్య ఇందు, అక్క రాధతో ఘర్షణకు దిగాడు. వారు ముగ్గురు తీవ్రంగా ప్రతిఘటించడంతో ఇంట్లో నుంచి కూరగాయల కత్తి తీసుకువచ్చిన రవితేజ వారిపై దాడి చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వారు అదే కత్తితో ఎదురు దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. రవితేజను బంధువులు హుటాహుటిన హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఘర్షణగా నమోదైన కేసును బాధితుడు మృతి చెందటంతో హత్య కేసుగా మారుస్తూ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

వైద్యం వికటించి చిన్నారి మృతి!

ఇల్లెందురూరల్ : వైద్యం వికటించి చిన్నారి మృతిచెందింది. ఈ సంఘటన సోమవార రాత్రి గుండాల మండలం శంభుని గూడేనికి చెందిన కడపటి శ్రీను, సమ్మక్కల కుమార్తె అయిన లావణ్య(7) అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్యసేవలు కోసం ఇల్లెందు మండలం కొమరారం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడి వద్ద చికిత్స చేయించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం తీసుకెళుతుండగా మార్గమధ్యలో మృతిచెందింది. ఆర్‌ఎంపీ వైద్యుడి నిర్లక్ష్యం మూలంగానే, వైద్యం వికటించి తమ పాప మృతి చెందినట్లు లావణ్య బంధువులు ఆరోపిస్తున్నారు. మంగళవారం కొమరారం గ్రామంలోని ప్రైవేటు వైద్యశాల ముందు లావణ్య బంధువులు ఆందోళనలు నిర్వహించారు. అనంతరం కొమరారం పోలీసులకు ఆర్‌ఎంపీ వైద్యుడిపై ఫిర్యాదు చేశారు.



లావణ్య మృతదేహం

జీవితంపై విరక్తితో యువకుడి బలవన్మరణం

- ఇటీవల వివాహ నిశ్చయం
- ప్రభుత్వ ఉద్యోగం రాలేదని మనోవేదన
- కోక్యాతండాలో విషాదం



ఉపేందర్ (ఫైల్)

కూసుమంచి: జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద సంఘటన ఖమ్మంజిల్లా కూసుమంచి మండలంలోని కోక్యాతండలో మంగళవారం జరిగింది. తండాకు చెందిన హాలావత్ ఉపేందర్ (27) బీఈడీ చదువుకున్నాడు. కొంతకాలంగా ఉద్యోగ అన్వేషణ చేస్తున్నాడు. ఈక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా కాంట్రాక్ట్ ఉద్యోగం సంపాదించాడు. ఇటీవల 20రోజుల క్రితం కుటుంబసభ్యులు ఇదేమండలానికి చెందిన ఓయువతితో వివాహ నిశ్చయం చేశారు. జీవితంలో ఇంకా స్థిరపడలేదని మదన పడుతున్నాడు. ఈక్రమంలో మంగళవారం సాయంత్రం ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఆసమయంలో మృతుడి సోదరుడు ఇంట్లోనే నిద్రిస్తున్నాడు. నిద్ర లేచిన అనంతరం ఉపేందర్ దూలానికి వేలాడుతుండటంతో వెంటనే కిందకు దింపి పరిశీలించగా అప్పటికే మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కూసుమంచి ఎస్‌ఐ రఘు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మం కలెక్టరేట్‌లో కూలిన చెట్టు

యువకుడికి తీవ్ర గాయాలు, మరో వ్యక్తికి స్వల్ప గాయం

ఖమ్మం కలెక్టరేట్ : ఖమ్మం కలెక్టరేట్‌లో చెట్టు కూలటంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం. కలక్టరేట్ ఆవరణంలోని క్యాంటీన్ పక్కనే ద్విచక్రవాహనాల పార్కింగ్ షెడ్ ఉంది. పక్కనే జామాయిల్ చెట్టు ఉదయం 11:15సమయంలో విరిగిపోయింది. క్యాంటిన్ షెడ్‌పై కుప్పకూలింది. దీంతో ట్రెజరీ బ్యాంకుకు వచ్చిన సురేందర్‌రెడ్డి అనే 22ఏళ్ల యువకుడి తలపై చెట్టు కొమ్మలు పడటంతో తీవ్రగాయాలయ్యాయి. తీవ్రరక్తస్రావం అవుతూ కుప్పకూలిపోయాడు. అపస్మారక స్థితిలోకి పోయిన ఆ యువకుణ్ణి ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తలకు 12కుట్లు వేశారు. అయితే అతను షాక్‌కు గురవ్వడంతో సాయంత్రానికి తేరుకున్నట్లు సమాచారం. ఆ యువకుడితో పాటు దొంగరి రాములు అనే మరో విశ్రాంత ఉద్యోగి కలెక్టరేట్‌కు వచ్చి క్యాంటిన్‌లో టీ తాగి నిల్చున్నాడు. ఆతని త లపై కొమ్మలు పడ్డాయి. ఒక్కసారిగా తలపై బలంగా పడడంతో మెడలకు తీవ్ర దెబ్బతగిలాయి. సమాచారం తెలియగానే కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కేర్‌టేకర్ మీనన్ ఆప్రాంతాన్ని పరిశీలించారు. సంఘటన జరిగిన తీరును సందర్శకులను అడిగితెలుసుకున్నారు.





క్షతగాత్రుడి వద్ద వివరాలు సేకరిస్తున్న అధికారులు, కూలిన చెట్టు

ఇద్దరు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

ఎస్‌ఎస్‌ఏ సైట్ ఇంజనీర్లపై ఉన్నతాధికారుల చర్యలు

ఖమ్మంఎడ్యుకేషన్: సర్వశిక్షాభియాన్ (ఎస్‌ఎస్‌ఏ)లో ఔట్‌సోర్సింగ్‌లో సైట్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న ఇద్ద రిని ఉద్యోగాల నుంచి తొలగించాలని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం అర్బన్, రూరల్ మండలాల సైట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎవీఎస్ నేతాజీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పనిచేస్తున్న వడ్డే శ్రీనివాస్‌ను తొలగించాలని డీఈవోకు ఉత్తర్వులు అందాయి. సర్వశిక్షాభియాన్‌లో వివిధ సివిల్ పనుల్లో అవకతవకలకు పాల్పడినట్టు విచారణలో వెల్లడి కావడంతో ఈచర్య తీసుకున్నారు. వీరు పనిచేసిన ప్రాంతాల్లో సివిల్‌వర్క్ రికార్డుల్ని విజిలెన్స్‌కు అందజేయకపోవడంతోపాటు పనులు జరగక పోయినా, జరిగినట్టు బిల్లుల్లో తప్పుడుగా చూపినట్టు బహిర్గతమైంది. విజిలెన్స్ అధికారుల సిఫారస్సు మేరకు వీరిని సర్వీసు నుంచి తొలగించాలని విద్యాశాఖ డైరెక్టర్, కమిషనర్ ఈనెల 21న ఆదేశాలు జారీచేశారు. గతఏప్రిల్ నుంచి నేతాజీ సెలవులో ఉన్నారు.

13క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ఏన్కూరు: మండల కేంద్రమైన ఏన్కూరు సమీపంలో మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న 13క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వైరాకు చెందిన వీరన్న ఏన్కూరు పరిసర గ్రామాల్లో రేషన్‌బియ్యాన్ని కొనుగోలు చేశాడు. ఓ వాహనంలో వీటిని తరలిస్తున్నాడు. పోలీసుల పెట్రోలింగ్ సమయంలో తనిఖీ చేయగా వీటిని స్వాధీనం చేసుకున్నారు. సివిల్‌సప్లయి డీటీ మురళీకృష్ణ, చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు లింగమూర్తి, జయకృష్ణ సమక్షంలో బియ్యాన్ని ఏన్కూరు డీలర్‌కు అప్పగించారు. కేసు నమోదు చేశారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	08

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	18
వందగదుల సదనం	62	45
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	19
సౌమిత్రి సదనం	30	23

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4గం. నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 9.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,800	4,700	5,050
మిర్చి	2,500	3,500	4,900
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,700	4,100	4,355
పెసలు	3,000	4,000	4,700
మొక్కజొన్న	1250	1250	1250
బొబ్బర్లు	-	-	-
మినుములు	-	-	-
వేరుశనగ	-	-	-





- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	24	29
కొత్తగూడెం	24	28

'సీతారామ' వేగం పెంచండి

హైదరాబాద్‌లో మంత్రులు తుమ్మల, హరీష్‌రావు సమీక్ష

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి సౌలభ్యం కల్పించేందుకు చేపట్టిన సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, హరీష్‌రావులు హైదరాబాద్‌లో మంగళవారం ప్రత్యేకంగా సమీక్షా సమావేశం నిర్వహించి త్వరితగతిన ప్రాజెక్టు పనులు చేపట్టాలని, భూసేకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అటవీ పర్యావరణ అనుమతులు పంప్‌హౌస్ పనులు, కెనాల్, ఇతర పనులపై సమీక్షించారు. అయిదు లక్షల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ప్రాజెక్టు పనులు పురోగతి అనుకున్నత వేగంగా లేకపోవడంపై మంత్రులు అసంతృప్తి వ్యక్తంచేశారు. 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని అధికారులకు సూచించారు. ఎనిమిది ప్యాకేజీల్లో ప్రస్తుతం మూడు ప్యాకే జీల పనులే ప్రారంభం కావడం, మిగతా అయిదు ప్యాకేజీల పనులు అగ్రిమెంట్ చేసుకోకపోవడంపై మంత్రి తుమ్మల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిదు పంప్‌హౌస్‌ల్లో ఒక పంపుహౌస్ పని మాత్రమే ప్రారంభం కావడంతో మిగిలిన పనులనూ వేగంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. డీజీపీఎస్ సర్వే భూసేకరణ ప్రక్రియ 10 రోజుల్లో వేగవంతం చేయాలని, నష్టపరిహారాన్ని రైతులకు వెంటనే చెల్లించాలని సూచించారు. ప్రాజెక్టుకు అవసరమైన అటవీ, పర్యావరణ అనుమతులు సత్వరం సాధించాలని, అటవీ, రెవెన్యూశాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని సూచించారు. అలాగే 13వ కి.మీ నుంచి 30 కి.మీ వరకు కెనాల్స్ తవ్వేందుకు వన్య ప్రాణి పరిరక్షణ బోర్డు నుంచి అనుమతి తీసుకోవాలని, ప్రత్యామ్నాయ భూములు కూడా వెంటనే చూపించాలని మంత్రులు సూచించారు. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, జేసీ రాంకిషన్, ఇరిగేషన్ ఎస్ఈ మురళీధర్, ఈఎంసీ నాగేందర్, సీఈ సుధాకర్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి, కొత్తగూడెం అధికాధికారులతో తన చాంబర్‌లో అనుమతులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సమీక్షలో వారం రోజుల్లో అన్ని అనుమతుల కోసం ప్రతిపాదనలు ఇరిగేషన్ శాఖకు సమర్పించాలని తెలిపారు.



తన చాంబర్‌లో జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న తుమ్మల

నేటి నుంచి ఇరు జిల్లాల్లో మంత్రి తుమ్మల పర్యటన

ఖమ్మం కలెక్టరేట్: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారంనుంచి నాలుగు రోజుల పాటు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూ డెం జిల్లాల్లో పర్యటించనున్నారు. నేడు మధ్యాహ్నం ఒంటిగం టకు హైదరాబాద్‌లో బయల్దేరి సాయంత్రం నాలుగంటలకు ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట క్రాస్‌రోడ్డు సమీపం లోని రామ్‌లీలా ఫంక్షన్‌హాల్లో నిర్వహించే సమావేశంలో పా ల్గొంటారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటా రు. సెప్టెంబర్ 1న ఖమ్మం చేరుకుని ఉదయం 10:30కి టీటీడీసీ సమావేశ మందిరంలో బద్రాద్రి కొత్తగూడెం ,ఖమ్మం జిల్లాల్లో చేపడుతున్న మిషన్‌భగీరథ పనుల ప్రగతిపై అధికారులతో సమీక్షి స్తారు. మధ్యాహ్నం 2:30కు తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలకు తిరుమలాయపాలెంలో మండలం కుక్కల తండాలో రోడ్డు అభివృద్ధి పనులకు మంత్రి శంఖుస్థాపన చే స్తారు. మధ్యాహ్నం 3:30కి మాధురిపురంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారుఅనం తరం నియోజకవర్గం రైతు సమన్వయ సమితి సమావేశంలో పాల్గొంటారు. సెప్టెంబరు రెండున ఉదయం తొమ్మిది గంటలకు సత్తుపల్లి చేరకుని స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10గంటలకు సతుపల్లి మండల అయ్యగారిపేటలో నూతనంగా నిర్మించిన మార్కెట్ గోదామును ప్రారంభిస్తారు.

11 గంటలకు సత్తుపల్లి మండలం లంకాసాగర్ గ్రామంలో ఫిస్‌సీడ్ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం నియోజకవర్గ రైతు సమన్వయ సమావేశంలో పాల్గొం టారు. మంత్రి తుమ్మల పర్యటన కోసం జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నీటిపారుదల శాఖ ఎస్ఈగా ధర్మా

ఖమ్మం కలెక్టరేట్ : నీటి పారుదలశాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈగా ధర్మా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం ఖమ్మం ఎస్ఈగా పనిచేస్తున్న మహేందర్‌రాజు ఈనెలాఖరున పదవీవిరమణ పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో నల్లగొండ నీటి పారుదల సర్కిల్‌లో ఎస్ఈగా పనిచేస్తున్న ధం

తాతయ్య కోసం.. ఓ యాప్



క్లిక్ అండ్ ఫైండ్

ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్స్, బయోకెమిస్ట్స్, ఎపిడెమియోలజిస్ట్స్, న్యూరో సైంటిస్ట్‌లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?


రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.




చెప్పగలరా?

జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

రంగులు వేయండి



దారి కనుక్కోండి




మీకు తెలుసా?



అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



పదాలు గుర్తించండి

shoe, duck, doll, globe, block, green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయంజకీ ▶ ....
2. అన్నతంత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నంవమార్త ▶ ....

జవాబులు

చెప్పగలరా? : జాతీయం
జంతర్‌మంతర్ : 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL




పాల్వంచలో ఓ దుకాణం వద్ద కూర్చున్న కూలీలు, పనులకు వెళ్తున్న దృశ్యం

ప్రాణం గాలిలో దీపం!

ప్రమాదకర పరిస్థితుల్లో పనులు ● చిరు ప్రాయంలోనే రెక్కలుముక్కలు

సెలవు వచ్చిందంటే పండుగే ● ఇదీ కేటీపీఎస్‌లో 'పొరుగు' కార్మికుల దుస్థితి

కేటీపీఎస్(పాల్వంచ): వారంతా నూనూగు మీసాల ప్రాయంలోనే మోయలేని భారాన్ని తలకెత్తుకున్నారు. దేశం కాని దేశానికి వచ్చి పనులు చేస్తూ మృత్యువాత పడుతున్నారు. పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్(కేటీపీఎస్)కు అనుబంధంగా రూ.5,290 కోట్ల వ్యయంతో చేపడుతున్న కేటీపీఎస్ ఏడోదశ పనులకు వచ్చి ఎన్ని జాగ్రత్తలు తీసుకొని పనులు చేస్తున్నా... ప్రమాదాలు ఆగడం లేదు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లో స్థానికులను పనులకు తీసుకుంటే ఏ చిన్న గొడవ జరిగినా ధర్నాలు, ఆందోళనలు అంటూ నానా యాగీ చేస్తారనే భావనతో పనులు పొందిన కాంట్రాక్టు సంస్థలు స్థానికేతరులచేతనే పనులు చేయించుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. అందుకే కర్మాగారంలో పని చేసే ప్రతి వంద మందిలో 90మంది ఇతర రాష్ట్రాల వారే ఉంటారు. బిహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ తదితర ప్రాంతాలకు చెందిన కార్మికులే ఇక్కడ అధికంగా పనులు చేస్తున్నారు.

ఎనిమిది మంది మృతి

ఇటీవల కేటీపీఎస్ ఏడోదశ నిర్మాణంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాల్లో ఎనిమిదిమంది మృత్యువాత పడగా వారిలో ఏడుగురు ఇతర రాష్ట్రాలకు చెందినవారే.... ఎంతటి ఎత్తు ప్రదేశంలో నైనా సునాయసంగా పనులు సులువుగా చేయగల నేర్పున్న కార్మికులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా దురదృష్ట సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. కర్మాగార నిర్మాణంలో పని చేసే కార్మికులకు ప్రతిఆదివారం సెలవు ఉంటుంది.

శనివారం వేతనాలు

ప్రతి శనివారం కాంట్రాక్టర్ వేతనం ఇస్తారు. దీంతో వలస కార్మికులు పాల్వంచ పట్టణానికి వచ్చి వారికి అవసరమైన సామగ్రిని కొనుగోలు చేసుకొని వెళ్తారు. పాల్వంచ మార్కెట్‌లో వర్తకులు వారికోసమే ప్రత్యేకంగా దుకాణాలు తెరిచిఉంచటం విశేషం.. కూరగాయలు, తినుబండారాలు, దుస్తుల దుకాణాలు ఆదివారం వలస కూలీలతో కళకళలాడుతుంటాయి. వారం పాటు పనిచేసే వలస కూలీలు పాల్వంచలోని పలు వీధుల్లో తిరుగుతూ కొత్త అనుభూతిని పొందుతుంటారు. జట్లు జట్లుగా పట్టణంలో తిరుగుతూ సందడి చేస్తుంటారు. వలస కార్మికుల రాకతో పట్టణంలోని శాస్త్రీరోడ్, కిన్నెరసానిరోడ్, పోస్టాఫీస్ రోడ్, భద్రాచలం రోడ్‌లు సందడిగా మారుతుంటాయి. ప్రతిరోజూ పనులకు వెళ్లే కార్మికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పనులు చేయాల్సిందే..

పేదలకు 'గృహ'యోగం

అంకంపాలెంలో ప్రారంభానికి సిద్ధమైన 'డబుల్' ఇళ్లు

రేపు ప్రారంభించనున్న ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల

విజయవంతం చేయాలి

విలేకరులతో ఎమ్మెల్యే తాటి

దమ్మపేట: అంకంపాలెంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ప్రారంభిస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలను అశ్వారావుపేట ఎమ్మెల్యే, ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. పట్వారిగూడెంలో విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ నాటికి ఇంటింటికీ తాగునీరందించే మిషన్ భగీరథ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల చొరవతో రాష్ట్రానికి ఆదర్శంగా అవిభాజ్య ఖమ్మం జిల్లా డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో ముందుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను అన్ని రకాల మౌళిక వసతులతో నిర్మిస్తూ దేశానికి ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తోందన్నారు. సీతారామ ప్రాజెక్టుతో ఈప్రాంతానికి గోదావరి సాగునీరందిస్తామన్నారు. మృతి చెందిన టీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా తాలుకూ నగదు రూ. రెండు లక్షల చొప్పున పరిహారం చెక్కులను మరీదు నాగేశ్వరరావు, మాడి మురళికృష్ణ కుటుంబాలకు అందచేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న గవర రమాదేవికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 48 వేలు అందజేశారు. కార్యక్రమంలో పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, ఆత్మ ఛైర్మన్ కే.వి.సత్యనారాయణ, పోతినేని శ్రీరామవెంకటరావు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొయ్యాల అచ్యుతరావు, సర్పంచ్ మోకాళ్ల గురుమూర్తి పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధంగా డబుల్ ఇళ్లు



విలేకరులతో మాట్లాడుతున్న తాటి వెంకటేశ్వర్లు

ఓఎస్డీ కార్యాలయంలో నవరాత్రి వేడుకలు

అన్నదానంలో పాల్గొన్న ఎస్పీ అంబర్ కిషోర్ ఝా

కొత్తగూడెం సాంస్కృతికం: జిల్లా కేంద్రంలోని ఓఎస్డీ కార్యాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను అధికారులు, సిబ్బంది వేడుకగా నిర్వహిస్తున్నారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతిని జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో అందరికి శుభం జరగాలని, సుఖసంతోషాలతో వేడుకలు నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. ఆపరేషన్స్ ఆర్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సునీల్ దత్, కొత్తగూడెం డీఎస్పీ సురేందర్‌రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, సీఐలు షుకూర్, శ్రీనివాస్, ఎస్ఐలు రామకృష్ణ, రవి, ఆర్ఎస్ఐలు దామోదర్, తిరుపతి, శ్రీధర్, ఎంపీటీవో సోములు, సత్యసాయి ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.



ఓఎస్డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి పూజలు చేస్తున్న ఎస్పీ అంబర్ కిషోర్ దంపతులు

జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలి

జెన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ రాధాకృష్ణ

కేటీపీఎస్(పాల్వంచ): నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ దేశంలోనే జెన్‌కో మంచి పేరుతెచ్చుకుంటోందని, క్రీడల్లోనూ జాతీయస్థాయి గుర్తింపు తీసుకురావాలని జెన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ సీ రాధాకృష్ణ అన్నారు. ఇటీవల శ్రీలంక వెళ్ళి సాంస్కృతిక పోటీల్లో బహుమతి సాధించిన కేటీపీఎస్ కార్మికుడు కళాకారుడు సిద్దెల హుసేన్‌ను అభినందించారు. మంగళవారం కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో హుసేన్‌ను ఆయన బహుమతితో సత్కరించారు. గోవాలో నిర్వహించిన పోటీల్లోనూ హుసేన్ ప్రథమ స్థానంలో నిలవటం అభినందనీయమని కేటీపీఎస్ ఓఅండ్ఎం చీఫ్ ఇంజనీర్ జాటోత్ సమ్మయ్య అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పథకాలు సాధించి జెన్‌కోకు అంతర్జాతీయ ఖ్యాతిని తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కేటీపీఎస్ స్పోర్ట్స్ సెక్రెటరీ వై వెంకటేశ్వర్లు, కోశాధికారి కల్తి నరసింహారావులు పాల్గొన్నారు.



హుసేన్‌ను అభినందిస్తున్న రాధాకృష్ణ




ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలేస్తున్న రంగయ్య, విద్యార్థినికి ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

క్రీడలతో మానసిక ఉల్లాసం

జిల్లా క్రీడాశాఖాధికారి వెంకట రంగయ్య

ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి ఎస్. వెంకట రంగయ్య తెలిపారు. మంగళవారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జిల్లా క్రీడలు, యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లాలోని అన్ని క్రీడా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులకు పెట్టింది పేరని కొనియాడారు. జిల్లాలో చాలామంది క్రీడాకారులు ఉన్నారని, వారందరు తాము ఎంచుకున్న క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం వివిధ క్రీడా అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను అందచేశారు. కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కరాటే రామస్వామి, స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు హన్మంతరాజు, తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు మొగిలి, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్, వ్యాయామఉపాధ్యాయుల ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, యోగా అసోసియేషన్ అధ్యక్షుడు గుమలాపురం సత్యనారాయణ, హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు హిమాం, క్రీడల యువజన సర్వీసుల శాఖ సిబ్బంది ఉదయ్ కుమార్, గంగన్న, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీల్లో చర్లకు మూడో స్థానం

చర్ల: మూడు రోజుల క్రితం తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో రాష్ట్రం నుంచి చర్ల జట్టు మూడో స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 26 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. జట్టులో నరేష్, సాయి వినయ్, వినోద్, మనోజ్‌కుమార్, బుచ్చిబాబు, కల్యాణ్, వినోద్‌కుమార్, జగపతిబాబు, వంశీరాం ప్రతిభ కనబరిచారు. వారివెంట కోచ్ రవికుమార్ ఉన్నారు.

చివరి క్షణంలో చర్ల ఎస్సై చేయూత

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటిన చర్ల జట్టు రాష్ట్రం నుంచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. కాగా పోటీలకు వెళ్లేందుకు నగదు లేక క్రీడాకారులు (విద్యార్థులు) తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆఖరి క్షణంలో ఆర్థిక సాయం కావాలని చర్ల ఎస్సై సత్యనారాయణను ఆశ్రయించారు. దీంతో ఆయన రూ.30 వేలు అందజేశారు. మంగళవారం సాయంత్రం ఎస్సైని వారు కలుసుకున్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఎస్సై సత్యనారాయణ

హలో..సింగరేణి

సీఎండీ ఆఫీస్, హైదరాబాద్ 040-23393746
సీఎండీ ఆఫీస్, కొత్తగూడెం 08744-245601
డైరెక్టర్ ఫైనాన్స్ & పీఏడబ్ల్యూ 08744-243021
డైరెక్టర్ ఆపరేషన్స్ 08744-242328
డైరెక్టర్ పీఏడబ్ల్యూ ఆఫీస్ 08744-245606
డైరెక్టర్ ఈ అండ్ ఎం 08744-245005
డైరెక్టర్ పీపీ 08744-242602
జీఎం పర్సనల్ ఐఆర్ 08744-245967

బరిలో కొన్నే..

సింగరేణి ఎన్నికలకు 17 సంఘాలకు అర్హత



ఇల్లెందు: సింగరేణి కాలరీస్ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో సెంట్రల్ లేబర్ కమిషనర్ కేవలం 17 కార్మిక సంఘాలకు పోటీ చేసే అర్హత ఉన్నట్లు ప్రకటించినప్పటికీ ఎన్నికల బరిలో దిగేందుకు కొన్ని సంఘాలు ఉత్సాహం చూపుతుండగా.. మరికొన్ని సంఘాలకు పోటీ చేసే అవకాశాలు లేకపోవడం గమనార్హం. డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) ఆదేశాల ప్రకారం ఏఐటీయూసీ, బీఎంఎస్, హెచ్ఎంఎస్, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, సంఘాలతోపాటు టీబీజీకేఎస్, ఇఫ్టూ, సింగరేణి గని కార్మికసంఘం, టీఎన్‌టీయూసీ, ఆర్‌సీఎంఎస్, ఏఐసీటీయూ, శ్రామికశక్తి ఏఐఎఫ్‌టీయూ, తెలంగాణ యూనియన్ ఆఫ్ బహుజన ఎంప్లాయిస్ ఆఫ్ సింగరేణి(టీయూబీఈఎస్), ప్రజాతెలంగాణ కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ ఫిల్లర్స్ అసోసియేషన్, సింగరేణి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ), తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం యూనియన్లు మాత్రమే పోటీ చేసేందుకు అవకాశం ఉంది. అయితే సింగరేణిలో కోల్‌మైన్స్ లేబర్‌యూనియన్(ఐఎన్‌టీయూసీ) అధ్యక్షుఇగా వున్న బీ. వెంకట్‌రావు టీబీజీకేఎస్‌లో చేరడం ఆయన వర్గీయులు కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ఆర్గనైజేషన్‌లో ఉంటుండటంతో కాంగ్రెస్ అనుబంధ యూనియన్‌గా జనక్‌ప్రసాద్ నాయకత్వంలోని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌ను ప్రకటించారు. సంజీవరెడ్డి, జనక్‌ప్రసాద్ నాయకత్వంలోని ఐఎన్‌టీయూసీని అధికారికంగా కాంగ్రెస్ అనుబంధ సంస్థగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ నాయకత్వం ఏఐటీయూసీకి మద్దతు ఇచ్చేందుకు అంగీకరించడంతో ఈ పర్యాయం సింగరేణి ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ఎన్నికల బరిలో దిగే అవకాశం లేదు. కాగా న్యూడెమోక్రసీలో సంభవించిన చీలికతో అనుబంధంగా ఉన్న ఇఫ్టూ పగ్గాలు ఎన్డీ చంద్రన్నవర్గం చేతికి దక్కాయి. చంద్రన్నవర్గానికి చెందిన ఇఫ్టూ అధ్యక్ష, కార్యదర్శులు సాదినేని, ముక్తార్‌పాష మాత్రమే కార్మిక మంత్రిత్వశాఖ నిర్వహించిన సమావేశాలకు హాజరుకావడం, మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో పాల్గొనడంతో ఎన్నికల్లో న్యూడెమోక్రసీ(చంద్రన్న వర్గం) అనుబంధ ఇఫ్టూ మాత్రమే ఎన్నికల్లో పాల్గొంటుందని సమాచారం. న్యూడెమోక్రసీ రాయలవర్గం అనుబంధ ఐఎఫ్‌టీయూకు సింగరేణి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకపోవడంతో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సి వుంది.

విప్లవ కార్మిక సంఘాల కూటమి యత్నాలు

సింగరేణిలో ఒక దశలో బలంగా వున్న విప్లవకర ట్రేడ్‌యూనియన్ ఉద్యమాలు బలహీనపడటంతో సింగరేణి కార్మికవర్గం అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతుందని భావిస్తున్న విప్లవ సంస్థలు సింగరేణిలో విప్లవ కార్మిక సంఘాలను ఏక త్రాటిపై తెచ్చేందుకు యత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. పోటీకి అర్హత కలిగిన విప్లవ కార్మికసంఘాల్లో గోదావరిలోయ బొగ్గుని కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ), శ్రామిక శక్తి(ఏఐఎఫ్‌టీయూ), సింగరేణి గని కార్మిక సంఘాలు(ఎస్‌జీకేఎస్) ఉన్నాయి. గత ఎన్నికల్లో ఐఎఫ్‌టీయూ బలమైన శక్తిగా ఉండి కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాల్లో విజయాలు సాధించిన నేపథ్యం ఉంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో గెలుపు ఓటముల మాట ఎలా వున్నప్పటికీ సింగరేణి కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను, కార్మికవర్గంపై పెరుగుతున్న పనిభారాలపై గని కార్మికులను చైతన్యపరిచేందుకు ఐక్యంగా పోటీ చేయాలన్న ప్రతిపాదనలను విప్లవ సంస్థల సానుభూతిపరులు తెరమీదకు తెచ్చినట్లు తెలిసింది.

21లో మూడు షిఫ్టులు..

- నిరసనలకు దిగివచ్చిన యాజమాన్యం
- ఉత్తర్వులు జారీ ● కార్మికుల హర్షం

ఇల్లెందుటౌన్: ఇల్లెందు 21ఇంక్లైన్ గనిలో రెండు షిఫ్టుల విధానాన్ని రద్దు చేసి మూడు షిఫ్టులనే కొనసాగిస్తూ యాజమాన్యం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రెండు రోజుల క్రితం ఆంధ్రజ్యోతిలో వెలువడిన '21వ గనిలో రెండు షిఫ్టుల విధానం' శీర్షికన ప్రచురితమైన కథనంతో వివిధ కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేశాయి. జీఎంకు వినతి పత్రాలు సమర్పించాయి. మూడు షిఫ్టులు కొనసాగించాలని డిమాండ్ చేశాయి. దీంతో మూడు షిఫ్టులు కొనసాగించాలని ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు షిఫ్టుల విధానం ప్రకటనతో కార్మికులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.

ఇది కార్మికుల విజయం: టీబీజీకేఎస్

21ఇంక్లైన్‌లో మూడు షిఫ్టుల విధానం కొనసాగించడం కార్మికుల విజయమని టీబీజీకేఎస్ ఇల్లెందు బ్రాంచ్ కార్యదర్శులు ఎస్వీ. రమణ, అంకిరామ్మూర్తి పేర్కొన్నారు.



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శైలజాఝాన్సీ

జాతీయ యోగా పోటీలకు అనుశ్రీ, ఆశామై

- అభినందించిన సింగరేణి మహిళా కళాశాల ప్రిన్సిపాల్

కొత్తగూడెం అర్బన్ : ఆలిండియా యోగా కల్చర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాసిక్‌లో జరిగే 30వ జాతీయ యోగాసన పోటీలకు సింగరేణి డిగ్రీ కళాశాల విద్యార్థినులు అనుశ్రీ, ఆశామై ఎంపికయ్యారని యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శైలజఝాన్సీ విద్యార్థినులను మంగళవారం అభినందించారు. నాసిక్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. విద్యార్థినులను ఆఫీస్ సూపరింటెండెంట్ అలేఖ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు డయల్‌యువర్ జీఎం

కొత్తగూడెం టౌన్: కొత్తగూడెం ఆర్టీసీ డిపో కార్యాలయంలో బుధవారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్‌యువర్ జీఎం కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజరు సామినేని నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రయాణీకులు, పట్టణ ప్రజలు సలహాలు, సూచనలు, డిపో అభివృద్ధికి చేపట్టే పలు కార్యక్రమాలపై ఫోన్ ద్వార తెలియచేయాలని కోరారు. సంప్రదించాల్సిన ఫోన్ నెం:9959225959ను సంప్రదించాలన్నారు.

ఓసీలో కనీస వసతులు కల్పించాలి

- హెచ్ఎంఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్



మణుగూరు: మణుగూరు ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్‌లో కార్మికులకు వెంటనే కనీస వసతులు కల్పించాలని హెచ్ఎంఎస్ మణుగూరు బ్రాంచి ఉపాధ్యక్షుడు కొడిపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంచినీరు. నిలువ నీడ లేక మణుగూరు ఓసీ గనిలో కార్మికులు ఇబ్బందులు పడుతూ పనిచేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కోట్ల రూపాలయలను ఖర్చు చేస్తున్నామని చెబుతున్న యాజమాన్యం అవి ఎక్కడ ఖర్చు చేస్తున్నారో చెప్పాలన్నారు. ఉత్పత్తి కోసం తాపత్రయ పడే అధికారులు కార్మికుల కనీస అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు లాలయ్య, రాంబాబు, ఆదాం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

- స్వచ్ఛపక్వాడ్ పక్షోత్సవంలో జనరల్ మేనేజర్ నర్సింహారావు

మణుగూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించడాన్ని అందరూ బాధ్యతగా భావించాలని ఏరియా జీఎం సీహెచ్.నర్సింహారావు అన్నారు. స్వచ్ఛ పక్వాడ్ పక్షోత్సవ ముగింపులో భాగంగా మంగళవారం పీవీ కాలనీ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత ఏరియా ఆస్పత్రి వెనుక భాగంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని అధికారులతో కలిసి తొలగించారు. ఖాళీ ప్రదేశంలో పండ్ల మొక్కలను నాటారు. అధికారులు, సిబ్బందితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జీఎం మాట్లాడారు. పరిశుభ్రత అనేది ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. అనంతరం సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తర్వాత స్వచ్ఛ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. వందలాది మంది విద్యార్థులు పాల్గొన్న ర్యాలీ బాంబే కాలనీ వరకు సాగింది. స్వచ్ఛత గురించి వివరించే ప్లకార్డులను చేబూని ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏరియా ఎస్వోటు జీఎం నారాయణ, ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, అధికారులు రవి, నాగరాజు, వెంకటరమణ, నాగేశ్వరరావు, రాజారమేష్, శ్రీనివాస్, రామ్మోహన్ రావు, జాన్‌వెస్లీ, స్వరూపారాణి, రాయుడు సీతారాం పాల్గొన్నారు.



ఆస్పత్రి ఆవరణను శుభ్రం చేస్తున్న దృశ్యం



మొక్క నాటిన జీఎం లక్ష్మీనారాయణ

కేటీపీఎస్‌లో ప్రచారజోరు

- ప్రచారంలో ముఖ్య నాయకులు
- గ్రూపు సమావేశాల నిర్వహణ

కేటీపీఎస్(పాల్వంచ): తెలంగాణ ఏర్పడిన తరువాత తొలిసారి విద్యుత్ సంస్థల్లో నిర్వహిస్తున్న గుర్తింపు సంఘ ఎన్నికల ప్రచారం కేటీపీఎస్‌లో జోరందుకుంది. ఎన్నికల బరిలో నాలుగు సంఘాలు మాత్రమే నిలువగా మంగళవారం మూడు సంఘాలు హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహించాయి. సెప్టెంబర్ ఎనిమిదిన నిర్వహించనున్న గుర్తింపు సంఘ ఎన్నికల్లో తమ సంఘాలకే ఓటు వేయాలని నాయకులు కేటీపీఎస్ అంబేద్కర్ సెంటర్‌లో బ్యానర్లు చేబూని నినాదాలుచేశారు. 1535 రాష్ట్ర అధ్యక్షుడు వజీర్ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. 1104 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అంజయ్య, జెన్కో ఉపాధ్యక్షుడు సంగెం సుధీర్, పెద్దపాక సత్యం, రామారావు నేతృత్వంలో గ్రూపు మీటింగులు నిర్వహించారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ 327 నాయకులు సాధం రామకృష్ణ, పాశం రవిబాబు, మల్లెల వీరనారాయణ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. వారికి మద్దతు ఇస్తున్న ఏఐటీయూసీ అనుబంధ హెచ్-64, టీడీపీ అనుబంధ టీఎన్‌వీకేఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీఆర్‌వీకేఎస్ రాష్ట్ర నాయకులు డోలి శ్రీను, చారుగండ్ల రమేష్ ప్రచారం నిర్వహిస్తున్నారు. వివిధ డివిజన్‌లలో జరిగిన ప్రచారంలో నాయకులు పీ రాము, కొర్రా వెంకట్‌నాయక్, మురళీకృష్ణ, మల్లేష్, రహీం, విజయకుమార్, పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించిన 1104 నేతలు



కేటీపీఎస్‌లో పోస్టర్లు వేస్తున్న 327 నేతలు



1535 నేతల ప్రచారదృశ్యం

జమిందార్ రాజేశ్వరావుకు పలువురి నివాళి

అన్నపురెడ్డిపల్లి: మండలంలోని రాజాపురం గ్రామంలో మృతి చెందిన జమిందార్ కాళ్ళూరి రాజేశ్వరరావుకు మంగళవారం ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఆయన మృతికి సంతాపంగా గ్రామంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, హోటల్లు స్వచ్ఛందంగా మూసివేశారు. ఆయన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

అర్హులకే ఎస్సీ రుణాలు

గ్రామ సభల్లో ఎంపీడీవో శ్రీలలిత

అశ్వారావుపేట రూరల్: నిరుపేద కుటుంబాలకు చెంది పూర్తి అర్హతలు ఉన్న వారికే ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరవుతాయని ఎంపీడీవో శ్రీలలిత తెలిపారు. మండలానికి వంద ఎస్సీ కార్పొరేషన్ యూనిట్లు మంజూరయ్యాయి. దరఖాస్తుదారుల ఎంపిక నిమిత్తం అధికారులు మండలంలోని అచ్యుతాపురం, ఊట్లపల్లి, మామిళ్లవారిగూడెం, తిరుమలకుంట, నారాయణపురం గ్రామాల్లో మంగళవారం గ్రామ సభలను నిర్వహించారు. సర్పంచ్‌లు బెల్లం సుజాత, తెల్లం వీరకుమారి, వగ్గెల లక్ష్మీ, రామలక్ష్మయ్య, తోడెం నాగేశ్వరరావు అధ్యక్షతల జరిగిన గ్రామసభల్లో దరఖాస్తుల వివరాలను, అర్హతలపై ఆరా తీశారు. ఎంపీడీవో శ్రీలలిత మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపికలు పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తాగునీరు, పారిశుధ్యం,



మాట్లాడుతున్న ఎంపీడీవో

ఉపాధి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం, మరుగుదొడ్ల బిల్లుల సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె తెలిపారు. సమావేశాల్లో కార్యక్రమంలో ఎంపీపీ బరగడ కృష్ణారావు, ఎంపీటీసీలు కొనకళ్ల చెన్నారావు, చిన్నంశెట్టి పల్లవి, కరుటూరి వెంకటేశ్వరరావు, ఈవోఆర్డీ దేవరాజ్, కార్యదర్శులు రాధాకృష్ణ, సాగర్, ప్రసాద్, వార్డుసభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అన్నపురెడ్డిపల్లి: రైతులను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం అన్నపురెడ్డిపల్లిలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే ఏడాది నుంచి రైతులకు పెట్టుబడులు నిమిత్తం ఎకరానికి రూ.4000 పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సితారామా ప్రాజెక్ట్ నిర్మాణం ద్వారా మండలానికి సాగు నీరు పుష్కలంగా అందుతుందని, పనులు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగు నీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అన్నపురెడ్డిపల్లిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలునాయక్, జడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి, తహసీల్దార్ మాలతి, డీసీఎంఎస్ సుధాకర్, ఎంపీటీసీ సభ్యుడు జవ్వాజి వీరభద్రం, సన్నేపల్లి నాగేశ్వరరావు, జోజ్యానాయక్, ప్రసాద్, కోత్తూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

పోడుదారులపై కేసులు ఎత్తివేయాలి: సీపీఐ

అశ్వారావుపేట: ఏజెన్సీ గ్రామాల్లో పోడుభూముల సాగుదారులపై పెట్టిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని సీపీఐ జిల్లా నాయకులు సయ్యద్ సలీం డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ హక్కు పట్టాలు జారీ చేయకుండా ప్రభుత్వం పోడుదారులపై అక్రమకేసులు బనాయిస్తుందని ఆవేదన వ్యక్త చేశారు. సమావేశంలో గన్నిన రామకృష్ణ, లక్ష్మి, కుంజా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొలం గట్లపై కంది సాగుచేయండి: ఏడీఏ

చంద్రుగొండ: వరి పొలాల గట్లపై అంతర పంటగా కంది సాగు చేయాలని తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని అశ్వారావుపేట ఏడీఏ అబ్జల్ బేగం సూచించారు. మంగళవారం సీతాయిగూడెం గ్రామంలో జరిగిన జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కంది పంట ప్రాముఖ్యత, వరి పొలాల్లో కాలి బాటలు, కంది సాగు ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఏవోలు ఛటర్జీ, అనూష, ఏఈవోలు నరేష్, శ్రీను, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అబ్జల్ బేగం

సొసైటీ చైర్మన్‌కు ఎమ్మెల్యే పరామర్శ

చంద్రుగొండ: అనారోగ్యానికి గురైన సొసైటీ చైర్మన్ ఇంజం గోపాలరావును గానుగపాడులో మంగళవారం ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ బాలు నాయక్, జడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సారేపల్లి శేఖర్, భూపతి రమేష్, శ్రీను, ఎం. నాగేశ్వరరావు, రామారావు, అబ్బాస్ అలీ, భగ్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ఆశా'లకు మలేరియా కిట్ల పంపిణీ

అశ్వారావుపేట రూరల్: గిరిజన ప్రాంతాల్లో మలేరియా నివారణకు అందరూ తమ వంతుగా కృషిచేయాలని ఎంపీపీ బరగడ కృష్ణారావు అన్నారు. మండలంలోని వినాయకపురం ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం 65మంది ఆశా కార్యకర్తలకు మలేరియా పరీక్షల కిట్లను అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మలేరియా పరీక్షలు చేసేలా వైద్యశాఖ కిట్లను సరఫరా చేస్తుందన్నారు. వైద్యులు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైద్యురాలు స్వాతి, సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, సీహెచ్‌వో రేణుకాదేవి, హెచ్‌ఈవో రాజు, శ్రీను పాల్గొన్నారు.

నేటినుంచి రెవెన్యూ గ్రామ సభలు

ములకలపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి బుధవారం నుంచి మండల వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ కె. రాం నరేష్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వారసత్వ భూములు సాగు చేసుకుంటున్న కుటుంబాలను గుర్తించి వారికి 1329, 129 ఈ-పహాణీలు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు. పట్టాదార్ల పేరు, పహాణీల్లో తప్పులు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'రుణాలు చెల్లించాలి'

ములకలపల్లి: ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో రుణాలు పొందిన రైతులంతా సకాలంలో చెల్లించి సంఘాభివృద్ధికి సహకరించాలని సొసైటీ అధ్యక్షుడు కరుటూరి కృష్ణ కోరారు. మంగళవారం ములకలపల్లి పీఏసీఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సంఘం ద్వారా మండల వ్యాప్తంగా 170 మందికి ద్విచక్ర వాహనాలు, 200 మందికి పాడి గేదెలు గతేడాది ఋణాలుగా ఇచ్చామని, కానీ వాటి వాయిదాలు కొందరు రైతులు సక్రమంగా చెల్లించడం లేదన్నారు. లబ్ధిదారులంతా సెప్టెంబరు 10తేదీ లోపు అప్పు చెల్లించాలని, లేకపోతే సహకార చట్టం ప్రకారం జప్తులు చేస్తామన్నారు.

చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమే: ఎంపీపీ

అశ్వారావుపేట టౌన్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమేనని ఎంపీపీ బరెగడ కృష్ణ అన్నారు. మంగళవారం ప్రపంచ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన క్రీడలను ఎంపీపీ, ఎంపీడీవో శ్రీదివి శ్రీలలిత ప్రారంభించారు. మూడు రోజులు జోనల్ స్థాయిలో క్రీడలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు శంకర్, వనిత, పీఈటీ కల్లూరు కృష్ణ, ఈవోఆర్‌డీ దేవరాజ్, టీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, సూరి పాల్గొన్నారు.

ములకలపల్లి: ములకలపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలను



ములకలపల్లిలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

వైస్ ఎంపీపీ గోళి రమణ ప్రారంభించారు. మండల స్థాయిలో విజేతలైన విద్యార్థులను జోనల్, జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్టు పాఠశాల హెచ్‌ఎం క్రీడల కన్వీనర్ ఎన్. వీరభద్రం అన్నారు.

టీకా అనంతరం పర్యవేక్షించాలి

అశ్వారావుపేట రూరల్: మీజీల్స్ రూబెల్లా టీకా వేసిన అనంతరం చిన్నారులను సిబ్బంది పర్యవేక్షించాలని వైద్యులు బి.ప్రసాద్ సూచించారు. మండలంలోని వినాయకపురం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో మంగళవారం వాగొడ్డుగూడెం, గంగారం, మొద్దులగూడెం, గాడ్రాల, దురదపాడు, అశ్వారావుపేటలో టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు వెయ్యి మంది చిన్నారులకు టీకా మందు వేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, హెచ్ఎస్ శ్రీను, హెచ్‌ఈవో రాజు పాల్గొన్నారు.

అభయాంజనేయుడికి ప్రత్యేక పూజలు



పూజల్లో గణపతి స్వాములు

అశ్వారావుపేట టౌన్: మండలంలోని ఊట్లపల్లి సమీపంలోని వెంకమ్మ చెరువుపై గల అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశ్వారావుపేటలో గణపతి మాలను ధరించిన దాదాపు 50మంది మాలాధరులు అభయాంజనేయుడికి తమలపాకులతో పాటు పలు రకాల పూజలను నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో గణపయ్యకు పూజలు



ఉసిర్లగూడెంలో అన్నసమారాధన



అశ్వారావుపేట కెమిలాయిడ్స్‌లో



దమ్మపేటలో మట్టి విగ్రహం

అశ్వారావుపేట/అశ్వారావుపేట రూరల్: గ్రామా గ్రామాన గణపయ్యకు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా పలుచోట్ల అన్నదానం నిర్వహించారు. గ్రామాల్లో కొలువు తీరిన గణనాథుడికి ఐదోరోజూ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తమామిళ్లవారిగూడెంలో చిందిరాల నాగేందరరావు, ఉసిర్లగూడెంలో మునియ్య, గంగా దంపతులు అన్నసమారాధన చేశారు. అశ్వారావుపేటలో కట్టా రాందాసు వీధి, మంగలి బజారు, నందమూరినగర్, అటెండర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద అన్నసమారాధన జరిగింది. భద్రాచలం మార్గంలోని లక్ష్మీగణపతి ఆలయంలో హోమాలు, పూజలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. సాయంత్రం వేళ మహిళలు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు.

దమ్మపేట: మండల పరిధిలో పలు గణేష్ మంటపాల వద్ద అన్నదాన వేడుకలు గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అంకంపాలెంలో జరిగిన అన్నదానంలో ఎస్ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.

మట్టి విగ్రహం ఏర్పాటు చేసుకున్న యువత

దమ్మపేటలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం రోడ్డు బజారు యువత స్వయంగా మట్టితో మూడడగుల విగ్రహాన్ని తయారు చేసుకొని తమ మంటపంలో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

కరెన్సీ నోట్లతో అలంకరణ



రావికంపాడులోని గణపయ్యకు కరెన్సీ నోట్లతో అలంకరించిన దృశ్యం

చంద్రుగొండ: నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రావికంపాడు గ్రామంలోని కోదండ రామాలయంలో కొలువైన గణేష్‌ను మంగళవారం కరెన్సీ నోట్లతో అలంకరించి భక్తులు పూజలు చేశారు. లక్ష రూపాయల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించి గ్రామస్థులు ప్రత్యేక నిర్వహించారు. ఆలయ పూజారి పొదిల భాస్కరశర్మ శాస్త్రోక్తంగా సంప్రదాయ రీతిలో పూజలు చేశారు. దీంతో పలువురు భక్తులు మండపం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది. ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.

ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..

1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..

టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్ సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**
వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ధాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్ సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్ సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నోయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 67

ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు:** 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు

ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 66

టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.

వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.

మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హత: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి

ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్టోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పొలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net





పినపాక మండలం సుందరయ్యనగర్ నుంచి ఓ గర్భిణిని మంచంపై మోసుకెళ్తున్న ఆదివాసీలు



పురిటినొప్పులతో బాధపడుతున్న అనితను ఎద్దులబండిలో ఏడుమెలికలవాగును దాటిస్తున్న దృశ్యం

అడవి బిడ్డల.. అరణ్య రోదన

సరైన రవాణా సౌకర్యం లేక.. వైద్యం అందక అవస్థలు

పురిటినొప్పులొస్తే.. మంచాలపై మోసుకెళ్లాల్సిన దుస్థితి

పినపాక: ప్రభుత్వాలు మారుతున్నాయ్.. పాలకులు మారుతున్నారు... కానీ ఆదివాసీల తల'రాత' మాత్రం మారడం లేదు. స్వచ్ఛభారత్.. స్వచ్ఛతెలంగాణ... పాలకుల నినాదాలుగానే మిగిలిపోతున్నాయి. అభివృద్ధిలో వెలిగిపోవడమేమో గానీ.. పారిశుధ్య నిర్వహణలో మాత్రం అట్టగుడు స్థాయిలోనే ఉంటున్నాయి. ఏజెన్సీలోని వలస ఆదివాసీ గ్రామాల్లోని ఇళ్ల పరిసరాలను చూస్తే ఇది స్పష్టమవుతుంది. ఇటీవల విస్తారంగా కురుస్తున్న వర్షాలకు.. గ్రామాలు బురదమయమయ్యాయి. ఎక్కడి మురుగుఅక్కడే నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల పాలవుతున్నారు. మౌలిక వసతుల కల్పనపై ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోలేదని ఆదివాసీలు ఆవేదన చెందుతున్నారు. గ్రామాల నుంచి బయట ప్రాంతాలకు వెళ్లాలన్నా.. రావాలన్నా కాలిబాటను ఏర్పాటు చేసుకున్నామని, పాలకులు మాత్రం తమపై శీతకన్ను వేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక తాగునీటి కోసం అడవుల్లోని వాగులు, వంకలు, చెలమలకు వెళ్లి.. బిందెల్లో తెచ్చుకుంటున్నామని వివరిస్తున్నామన్నారు.

మంచమే వారికి 108 వాహనం

ఓ వైపు పురిటినొప్పులు.. మరో వైపు ఎడతెరిపి లేని వాన. వైద్యం అత్యవసరమని తెలిసినా దిక్కుతోచని పరిస్థితి. ఆరు కి.మీ. దూరంలో ప్రభుత్వ ఆసుపత్రి. బురదమయంగా ఉన్న రహదారి.. రవాణా సౌకర్యం లేని దుస్థితి. గత్యంతరం లేక మంచమే 108గా మారింది. ఐదు కి.మీ. అలాగే మోసుకు రావాల్సిన పరిస్థితి. ఇలా సరైన వైద్య సౌకర్యాలు లేక ఆదివాసీలు అరణ్య రోదన అనుభవిసస్తున్నారు.

తల్లడిల్లిన తల్లి

పురిటి నొప్పులతో నాలుగు కిలోమీటర్లు ఎద్దులబండిపై ప్రయాణం

కిన్నెరసాని, ఏడుమెలికలవాగులను దాటేందుకు ఇబ్బందులు

రెండు గంటల పాటు నరకయాతన

గుండాల: అమ్మా అనే పిలుపును అందుకునే క్రమంలో మన్యం వనితలు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. సరైన వైద్యం అందే పరిస్థితి లేకపోవడంతో నిండు గర్భిణులు తల్లడిల్లుతున్నారు. బురద రహదారులు, మార్గం మధ్యలో పొంగుతున్న వాగులు, వంకలు.. ఫలితంగా గ్రామాల్లోకి 108 వాహనాలు వెళ్లని పరిస్థితి. దీంతో గర్భిణీలను పీహెచ్‌సీలకు తీసుకొచ్చేందుకు నరకయాతన పడుతున్నారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలోని ఎలకలగడ్డ గ్రామానికి చెందిన ఇర్ప అనితకు పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందించారు. కానీ ఏడుమెలికలవాగు పొంగుతుండటంతో ఆ108 వాహనం గ్రామంలోకి వచ్చే వీలు లేకుండా పోయింది. దీంతో అనితను ఏడుమెలికల వాగు వరకు ఎడ్లబండిపై రావాలని సూచించడంతో కుటుంబ సభ్యులు అనితను ఎడ్లబండిపై గుండాలకు తరలించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో మార్గం మధ్యలోని కిన్నెరసానిని దాటించారు. అక్కడి నుంచి మరో మూడు కిలోమీటర్లు బురద రహదారిలో ఎడ్లు కదలలేక పోవడంతో, ఎడ్లబండిపై గంటన్నరకు పైగా ప్రయాణం చేసి, ఏడుమెలికలవాగు వద్దకు తీసుకొచ్చి.. అక్కడి నుంచి 108లో గుండాల పీహెచ్‌సీకి తరలించారు. అలా ఎన్నో అవరోధాలను అధిగమించి పీహెచ్‌సీలో చేర్చిన 30నిమిషాల్లోనే అనిత ఆడబిడ్డకు జన్మనిచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

మహిళను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు నర్సాపురం-గుండాల మధ్య మల్లన్నవాగు దాటిస్తున్న కుటుంబ సభ్యులు



● వైద్యం కోసం...

పల్లెజనం వైద్యం కోసం నానా అవస్థలు పడుతున్నారనడానికి ఈ చిత్రమే నిదర్శనం. వాగులు పొంగుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుంచి రవాణా కష్టతరమవుతోంది. గుండాల మండలం నర్సాపురానికి చెందిన సనప కుమారికి రక్తపోటు తగ్గింది. దీంతో ఆమెను మంగళవారం గుండాల పీహెచ్‌సీకి తీసుకెళ్లేందుకు 108వాహనం వచ్చే అవకాశం లేక పోవడంతో.. కుటుంబసభ్యులు.. మల్లన్నవాగును దాటించి గుండాల పీహెచ్‌సీకి తరలించారు. ప్రతీ వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు గిరిజనులకు సర్వసాధారణమైపోయాయి.

రామయ్యను దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వి.నాగిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. లక్ష్మీతాయారు ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డీవో శివనారాయణరెడ్డి, తహసీల్దారు రామకృష్ణ, ఎస్సై కరుణాకర్ ఉన్నారు.



ధ్వజస్తంభానికి మొక్కుతున్న నాగిరెడ్డి

రామయ్యకు ఘనంగా నిత్యకల్యాణం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో స్వామి వారికి మంగళవారం బేడా మండపంలో నిత్యకల్యాణం సంప్రదాయబద్దంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్యకల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

స్వల్పంగా పెరిగిన గోదావరి నీటిమట్టం

భద్రాచలం: ఎగువ భాగాన కురిసిన భారీవర్షాలతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. సోమవారం సాయంత్రం 16.1 అడుగులున్న గోదావరి నీటిమట్టం మంగళవారం సాయంత్రంకు 17 అడుగులకు చేరుకుంది. ఈ నీటిమట్టం పెరుగుదల మరో మూడు అడుగుల్లోపు ఉండే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా భద్రాచలంలోని గోదావరి స్నానఘట్టాల సమీపంలోకి వరద నీరు చేరుకుంది. కాగా గోదావరిలో వివిధ ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భక్తులు వస్తుండటంతో పోలీసులు, గజఈతగాళ్లను ఏర్పాటుచేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు గస్తీ తిరుగుతున్నారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు నుంచి ఆరు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 24,412 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. ప్రస్తుతం తాలిపేరు జలాశయం నీటిమట్టం 71.70 మీటర్లు ఉండగా ఇన్‌ఫ్లో 24,400 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 160 క్యూసెక్కులు ఉన్నాయి.



భద్రాచలం వద్ద గోదావరి



ప్రకృతిపై దృష్టి పెట్టి..

మట్టి విగ్రహం నిలబెట్టి..





కొత్తగూడెం కూలీలైన్ ఏరియాలో మట్టిగణపతి సన్నిధిలో భక్తులు



లక్ష్మీదేవిపల్లి పంచాయతీ బొడ్రాయికాలనీలోని మట్టివిగ్రహం



లక్ష్మీదేవిపల్లి పంచాయతీ ప్రశాంతినగర్‌లో..

ఓ వైపు గణపతిపై భక్తిని ప్రదర్శిస్తూనే.. మరోవైపు పర్యావరణంపై తమకున్న బాధ్యతను చాటిచెప్పేవారి సంఖ్య పెరుగుతోంది..! ఈ ఏడాది ప్రతిష్ఠించిన మట్టి విగ్రహాలే ఆ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. రసాయన విగ్రహాల వల్ల ప్రకృతికి కలిగే నష్టాన్ని, మట్టి ప్రతిమలతో కలిగే మేలును స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ ప్రేమికులు సైతం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ ప్రచారం కాస్త ఫలించిందనే చెప్పొచ్చు. ఈ ఏడాది ఇరు జిల్లాల్లో సుమారు 250 మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసినట్టు అంచనా. ఖమ్మం నగరంలోనే వందకు పైగా నిలబెట్టారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా చక్కని ఆకృతుల్లో ఉన్న విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవ కమిటీలన్నీ ఇదే విధానాన్ని అనుసరిస్తే.. రానున్న రోజుల్లో మట్టి విగ్రహాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో అందరూ మట్టి వినాయకున్నే పూజించాలని కోరుకుంటూ మట్టి గణేష్‌కి జై...

- ఖమ్మం సాంస్కృతికం / కొత్తగూడెం సాంస్కృతికం



కొత్తగూడెం కూలీలైన్ ఏరియాలో...



ఖమ్మంలోని సాయిబాబా టెంపుల్ రోడ్డులో..



ఖమ్మంలోని మామిళ్లగూడెంలో...



ఖమ్మంలోని వివేకానంద స్కూల్ దగ్గర..



ఖమ్మంలోని బస్‌డిపో వెనుక..




ఖమ్మంలోని మమతా కాలేజీ రోడ్డులో..



ఖమ్మంలోని టీడీపీ ఆఫీస్ దగ్గర..





ఖమ్మం డీఎస్పీ ఆఫీసు రోడ్డులో..

అందరూ సహకరించాలి..
వినోద్ లహోటీ,
స్తంభాద్రి ఉత్సవ సమితి అధ్యక్షుడు



మట్టి విగ్రహాల ఏర్పాటుకు అందరి సహకారం ఎంతో అవసరం. విస్తృత ప్రచారం చేశాం. వచ్చే ఏడాది మట్టి విగ్రహాలు నిలబెట్టేలా కమిటీ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం కూడా సహకరించాలి. ప్రజాప్రతినిధులూ భాగమవ్వాలి.

లాభాపేక్ష లేకుండా అందిస్తాం..
కీసర జయపాల్‌రెడ్డి,
స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి



ఎలాంటి లాభాపేక్ష లేకుండా జిల్లావ్యాప్తంగా మట్టి విగ్రహాలను అందిస్తాం. అంతటా మట్టి విగ్రహాలను నిలబెట్టేలా చేయాలన్నదే మా ప్రధాన ఉద్దేశం. ఇందుకోసం చాలా కృషి చేస్తున్నాం. భక్తులూ సహకరించాలి.

ప్రకృతిని కాపాడాలి..
మోత్కూరి నారాయణరావు,
స్తంభాద్రి సమితి గౌరవాధ్యక్షుడు



ప్రకృతిని కాపాడటం అందరి బాధ్యత. అందుకే మా వంతుగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నాం. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాల ఏర్పాటు వల్ల కలిగే అనర్థాలను నిర్వాహకులకు వివరిస్తున్నాం.

ప్రభుత్వం తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలి..
ప్రసన్నకుమార్,
స్తంభాద్రి ఉత్సవ సమితి కోశాధికారి



ప్రభుత్వం మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. దీనివల్ల నిర్వాహకులపై ట్రాన్స్‌పోర్టు ఇబ్బంది పడకుండా ఉంటుంది. మట్టి విగ్రహాల ఏర్పాటులో ఖమ్మం జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలన్నదే ఆకాంక్ష.



విద్యార్థులు కావలెను!

- డిగ్రీలో తగ్గుతున్న ప్రవేశాల సంఖ్య
- ఈ ఏడాది మరీ అధ్వానం
- కొత్త కోర్సుల ఏర్పాటు లేకపోవడమే కారణం
- కేయూ పరిధిలో 26 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు
- ప్రక్షాళన అవసరముంటున్న అధ్యాపకులు

భద్రాచలం: డిగ్రీవిద్యపై విద్యార్థులు పెదవి విరుస్తున్నారు. ఏటా తగ్గుతున్న ప్రవేశాలే ఇందుకు నిదర్శనం. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 292 కళాశాలలున్నాయి. 1, 25, 137 సీట్లున్నాయి. సీట్ల భర్తీ పూర్తయింది. ఇటీవలే మూడో విడత కార్యక్రమం పూర్తి చేశారు. మూడు విడతల్లో 43,203 మంది డిగ్రీలోని ఆయా కోర్సుల్లో ప్రవేశం పొందారు.

నిర్వాహకులు కోరితే..

డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు చేరకపోవంతో పలు కళాశాలల యాజమాన్యాలు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులను సంప్రదించారు. గడువును పెంచాలని కోరారు. ఫలితంగా విద్యా మండలి మూడో విడత ప్రశేశాలకు పచ్చ జెండా ఊపింది. 19న మూడో విడత కార్యక్రమం పూర్తయింది. అయినా.. ఆశించిన ఫలితం లేదు. 'మా అమ్మా నాన్నలు చాలా కష్టపడి నన్ను చదివిస్తున్నారు. నా మిత్రులంతా డిప్లొమా చదివారు. ప్రస్తుతం ప్రైవేట్ కంపెనీల్లో పని చేస్తున్నారు. నెలకు రూ. పది నుంచి రూ. పదిహేను వేల వరకు సంపాదిస్తున్నారు. ఈక్రమంలోనే నేను డిగ్రీ మధ్యలో మానేశా. డిప్లొమాలో చేరానని' పేరు ప్రచురించేందుకు ఇష్టపడని ఓ విద్యార్థి 'ఆంధ్రజ్యోతి'తో పేర్కొన్నాడు.

తరగతులు ప్రారంభమైనా..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 ప్రభుత్వ, 63 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలున్నాయి. గత నెల మూడున డిగ్రీ తరగతులు ప్రారంభమయ్యాయి. ఒకవైపు బోధన సాగుతున్నా.. ఇటీవలే ప్రవేశాలు పూర్తవడం గమనార్హం. సెమిస్టర్ విధానం నేపథ్యంలో చివరి విడతలో ప్రవేశాలు పొందిన వారు దాదాపు 45 రోజుల బోధన అందదు. వీరికి పాఠాలు ఎలా చెప్పాలో అర్థం కావడంలేదని అధ్యాపకులు అంటున్నారు.

ఇంజనీరింగ్, మెడిసిన్‌పైనే దృషి

ఇంటర్ పూర్తయ్యాక ప్రతిభావంతులైన విద్యార్థులు మెడిసిన్ లేదా ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. వాటిల్లో సీట్లు రాని వారు డిగ్రీని ఎంచుకుంటున్నారని తెలుస్తోంది. వారిలో కూడా అధ్యాపకులు చెబుతున్న పాఠాలను విని అర్థం చేసుకునే వారు కొద్ది మంది మాత్రమే. అందుకే ఏటా డిగ్రీలో ఉత్తీర్ణతశాతం దారుణంగా పడిపోతోంది.

26 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు

ఆన్‌లైన్ విధానం(దోస్త్) ద్వారా ప్రవేశాలు మొదలైనప్పటి నుంచి కళాశాలల్లో భారీగా సీట్లు మిగులుతున్నాయి. ఈ ఏడాదీ అదే కథ పునరావృతమైంది. 26 కళాశాలల్లో సున్నా ప్రవేశాలు నమోదయ్యాయి.

భారీగా సీట్ల మిగులు...

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 292 కళాశాలలున్నాయి. 1,25,137 సీట్లున్నాయి. ఉమ్మడి ఖమ్మంలో 13 ప్రభుత్వ, 65 ప్రైవేట్ కళాశాలున్నాయి. మూడో విడత కౌన్సెలింగ్ ముగిసే నాటికి భారీగా సీట్లు మిగిలాయి. ఇందులో ప్రభుత్వాని కన్నా ప్రైవేట్ కళాశాలల్లోనే సీట్లు మిగిలిపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో సీట్ల సంఖ్యతో పాటు కాలేజీల సంఖ్యను సగానికి తగ్గించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది.



సీబీఎస్ఈని పూర్తిస్థాయిలో అమలు చేయాలి
ఎన్. గోపి, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్

సీబీఎస్ఈని పూర్తిగా అమలు చేయాలి. సమాజానికి అవసరమైన కోర్సులు నిర్వహించాలి. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ 25 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించిన తరగతులుమూసివేయాలన్నారు.



పరిపూర్ణమైన విద్యనభ్యసిస్తే ఉద్యోగాలకు డోకా లేదు
బి.శ్రీనివాస్, ఆంగ్ల అధ్యాపకులు, భద్రాచలం

కేవలం పరీక్షలను దృష్టిలో ఉంచుకొని చదవడం సమంజసం కాదు. డిగ్రీలో పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించి చదివితే ఉద్యోగాలకు ఎంపిక అవుతారు. ఉపాధి అవకాశాలను కల్పించే కోర్సులకు ప్రాధాన్యమివ్వాలి.



గ్రామీణస్థాయి విద్యార్థులకు ఆన్‌లైన్‌తో ఇబ్బందులు
బి.వరప్రసాద్, పీజీ విద్యార్థి, భద్రాచలం

ఆన్‌లైన్ ప్రవేశాలతో దరఖాస్తుపై అవగాహన లేక గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. అలాగే దరఖాస్తు చేసుకున్న గ్రూపులో కాకుండా మరో గ్రూపులో సీటు రావడంతో కొంతమంది డిగ్రీలో చేరలేదు.



డిటెంక్షన్ విధానంతో విద్యార్థుల్లో భయం
కె.సాహితి, బీఎస్సీ ద్వితీయ సంవత్సరం, భద్రాచలం

40 శాతం మార్కులు వస్తేనే ఉత్తీర్ణత అని లేదంటే డిటెంక్షన్ విధానంతో అదే తరగతి చదవాలని సరికొత్తగా నిబంధనలు రావడంతో విద్యార్థుల్లో భయం నెలకొంది. డిగ్రీ చదివేందుకు భయపడుతున్నారు.

ఏడాదిలో పంచాయతీ..?

- వచ్చే ఏడాది జూలై, ఆగస్టు నాటికి ఎన్నికలు? ● తెలంగాణ రాష్ట్రంలో మెదటిసారిగా..
- ఈవీఎంల వినియోగానికి కసరత్తు? ● ఖమ్మంలో నేడు రాష్ట్ర ఎన్నికల అధికారి సమీక్ష

ఖమ్మం కలెక్టరేట్: వచ్చే ఏడాది ఈ సమయానికి రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సమరం మొదలు కానుందా..? అంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. అన్ని కుదిరితే వచ్చే ఏడాది జూలై, ఆగస్టు నాటికి పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. ఈ మేరకు ఎన్నికల సంఘం నుంచి ఇప్పటికే ఆదేశాలు రాగా.. ఎన్నికల అధికారి నాగిరెడ్డి నేడు ఖమ్మంలో ఉమ్మడి జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. పంచాయతీ ఎన్నికల కోసం తీసుకోవాల్సిన చర్యలు, సన్నాహాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో వినియోగించాల్సింది బ్యాలెట్ బాక్సులా..? లేక ఈవీఎంలా..? అనే అంశంపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారులు ఓటర్ల జాబితాపై కసరత్తు చేపట్టారు. మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల ఓటర్ల జాబితాను సిద్ధం చేశారు. ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ ఓటర్ల సర్వే ఇంటింటికీ చేపడుతున్నారు. ఇది కూడా దాదాపు 60శాతం పూర్తికావచ్చింది. అక్టోబర్‌నాటికి ఓటర్ల తుదిజాబితా అధికారులు ప్రకటించనున్నారు.

రాష్ట్రంలో తొలి పంచాయతీ ఎన్నికలు..

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న పంచాయతీ ఎన్నికలు ఇవి. దీంతో.. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల కోలాహలం త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలు, సిబ్బంది అవసరం, తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. ఓటర్ల లెక్క తేలిన తర్వాత గ్రామాల వారిగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, కొత్తముసాయిదా ప్రకారం పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి సన్నాహాలు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి నివేదించిన తర్వాత.. సంఘం ఆదేశాల మేరకు గ్రామాల కులాల ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. ఈ ప్రక్రియ వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తిచేసే అవకాశం ఉంది.

పంచాయతీలుగా తండాలు..

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తండాలను గ్రామపంచాయతీలుగా మార్చే విధానంపై కూడా ప్రభుత్వ యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఖమ్మం జిల్లాలో 427 పంచాయతీలు ఉండగా.. తండాలు పంచాయతీలుగా మార్చితే కొత్తగా ఏర్పడే పంచాయతీలు 65వరకు ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రస్తుతం 205 పంచాయతీలు ఉండగా.. 137 తండాలకు పంచాయతీల యోగం పట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే.. మేజర్ పంచాయతీల జనాభా ఆధారంగా కూడా కొత్తగా పంచాయతీలను ఏర్పాటు చేయాలన్న యోచనలో ప్రభుత్వం ఉంది. అదే జరిగితే.. మేజర్ పంచాయతీలూ విడిపోయి, కొత్త పంచాయతీలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.



భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల మ్యాప్

- ఖమ్మం జిల్లాలో మొత్తం పంచాయతీలు: 207
- తండాలను పంచాయతీలుగా గుర్తిస్తే ఏర్పడే కొత్త పంచాయతీలు :65
- భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పంచాయతీలు: 205
- తండాలను పంచాయతీలుగా మారిస్తే ఏర్పడే కొత్త పంచాయతీలు: 137
- ఖమ్మం జిల్లా ఓటర్లు : (2011 లెక్కల ప్రకారం)
- పురుషులు : 5,17,364
- స్త్రీలు:5,29,759
- మొత్తం :10,47,177
- భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఓటర్లు:
- పురుషులు:4,80,176
- స్త్రీలు :4,89,601
- మొత్తం: 9,69,824

ఆంధ్రజ్యోతి
కొత్తగూడెం
4
బుధవారం 30 ఆగస్టు 2017
కొత్తగూడెం, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, జూలూరుపాడు

సీపీఎస్‌ను రద్దు చేసి వోపీఎస్‌ను ప్రవేశపెట్టాలని ఒకటిన నిరసన: పీఆర్‌టీయూ

కొత్తగూడెం టౌన్: సీపీఎస్‌ను రద్దు చేసి వోపీఎస్‌ను ప్రవేశపెట్టాలని ఒకటోతేదీ ఎంఇవో కార్యాలయం ఎదుట జరిగే నిరసనను విజయవంతం చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.వెంకటేశ్వరరావు (డీవీ), బి. రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బాబుక్యాంపు పాఠశాలలో జరిగిన పీఆర్‌టీయూ సమావేశంలో వారు మాట్లాడారు. సీపీఎస్ వల్ల భద్రత లేకుండపోయిందని, పెన్షన్ అనేది ఉద్యోగి హక్కని అన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను ప్రవేశపెట్టేందుకు ఉపాధ్యాయులందరు నల్లబ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామం సమయంలో ఎంఇవో కార్యాలయం ఎదుట నిరసన తెలపాలని పిలుపునిచ్చారు.

నగదు కోసం..కోటి పాట్లు

- ఖాతాదారులతో బ్యాంకులు కిట కిట
- క్యూలో అల్లాడిన పండుటాకులు
- వసతులు కరవై ఇబ్బందులు


ఎస్‌బీఐలో బారులు తీరిన ఖాతాదారులు


ఎస్‌బీఐ వద్ద వేచి ఉన్న బుచ్చమ్మ

జూలూరుపాడు: సామాన్యులకు నగదు కష్టాలు ఇంకా తొలగలేదు. తమ పింఛన్లు పొందేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. రోజంతా బ్యాంకుల వద్ద నిలబడాల్సిన పరిస్థితి ఉత్పన్నమౌతుంది. పండుటాకులు సైతం ఇందుకు మినహాయింపు కాదు. మంగళవారం జూలూరుపాడులోని ఎస్‌బీఐ, ఏపీజీవీబీ బ్యాంకుల్లో నగదును పొందేందుకు వివిధ గ్రామాలకు చెందిన ఖాతాదారులు, రైతులు సహా ఆసరా పింఛన్లు పొందేందుకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు వందలాదిగా బారులు తీరారు. మూడు కాళ్ల వృద్ధులు పింఛన్ సొమ్మును పొందేందుకు ఇబ్బందులు పడ్డారు. పాపకొల్లు వాసి పాలెపు భద్రమ్మ అనే వృద్దురాలు ఏపీజీవీబీ వద్ద, సూరారం గ్రామానికి చెందిన పి.బుచ్చమ్మ ఎస్‌బీఐ వద్ద పింఛన్ కోసం అష్టకష్టాలు పడ్డారు. క్యూలైన్‌లో నిలుచోలేక ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్యాంకు ద్వారాల ముందే కూర్చొని తమకు పింఛన్ సొమ్మును అందించాలని వచ్చే పోయే ప్రజలను వేడుకున్నారు.


ఏపీజీవీబీ వద్ద పడిగాపులు పడుతున్న పాపకొల్లు వృద్ధురాలు భద్రమ్మ

శ్రీవిద్యలో జాతీయ క్రీడాదినోత్సవం

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి: దిగ్గజ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని లక్ష్మీదేవిపలి శ్రీ విద్య విద్యాలయంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించిన 3కే రన్‌లో విద్యార్థిని బి. దేదీప్య మూడోస్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్, బి. తనయ్, వైభవ్ ఏడు, ఎనిమిది స్థానాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ వీజేవీకే భరత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సీఈఓ ఎం. చైతన్యకృష్ణ మాట్లాడారు. మానసిక ఎదుగుదలకు, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదపడతాయని, ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



నేషనల్ స్పోర్ట్స్‌డే అక్షరాకృతిలో విద్యార్థుల ప్రదర్శన

పోటీ పరీక్షలకు ప్రణాళిక అవసరం

పాల్వంచ రూరల్: పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు సరైన ప్రణాళిక అవసరమని తహసిల్దార్ గనియా అన్నారు. అటవీశాఖాధికారుల ఉద్యోగాలకు అర్హత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తరగతులను మంగళవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. సిలబస్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. పట్టుదలతో చదవాలన్నారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎఆర్.సత్యవతి, మానస అకాడమి డైరెక్టర్ టి. ప్రభుకుమార్, లెక్చరర్లు జి. వెంకయ్య, విజయ్, అజయ్, సీతారాం పాల్గొన్నారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూపా: ఆనందోబ్రహ్మ
- మహేశ్వరి: అర్జున్‌రెడ్డి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
బుధవారం డ్యూటీ డాక్టర్
మాలతి సరళ

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 29న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 5న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు (రైతుబజారు)	35
వంకాయ	40	గోరుచిక్కుళ్లు	30
బెండకాయ	30	చామగడ్డ	50
కాకరకాయ	30	అలుగడ్డ	20
బోడకాకర	120	క్యారెట్	70
బీరకాయ	25	తెల్లవంకాయ	40
దొండకాయ	20	తోటకూర	3
చిక్కుళ్లు	40	కొత్తిమీర	20
దోసకాయ	15	చుక్కకూర	3
సొరకాయ	15	బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

ప్రజలపక్షాన నిలిచేదే టీడీపీ: కోనేరు పూర్ణ

- నంద్యాల విజయంతో కొత్తగూడెంలో సంబరాలు

కొత్తగూడెం టౌన్: ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ నంద్యాలలో గెలుపు రుజువు చేసిందని టీడీపీ నాయకుడు కోనేరు పూర్ణచందర్‌రావు అన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి విజయంతో టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా పూర్ణచందర్‌రావు మాట్లాడారు. ఏపీ సీఎం చంద్రబాబు చేసిన అనేక అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ఉప ఎన్నికల్లో విజయానికి కారణమయ్యాయన్నారు. 2019 ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ రావి రాంబాబు, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి గుగులోత్ కృష్ణ, స్టీవెన్, వనమా పిచ్చయ్య, సర్వర్‌పాషా, కృష్ణమూర్తి, కోటయ్య, శివ, నాగేష్, ఎలియా, రాంచందర్, అజేయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు 81వ జయంతి సందర్భంగా బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద రక్తదాన శిబిరం, పేదలకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.


సంబరాలు జరుపుకొంటున్న దృశ్యం

ప్రొఫైల్ బ్యాగులు ఏర్పాటు చేయాలి: సీడీపీవో

జూలూరుపాడు: అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని ప్రీస్కూల్ పిల్లల అభివృద్ధి, నైపుణ్యాలను వారి తల్లిదండ్రులకు తెలియజేసేందుకు అంగన్‌వాడీ టీచర్లు ప్రీస్కూల్ చిల్డ్రన్ ప్రొఫైల్ బ్యాగులను ఏర్పాటు చేయాలని చంద్రుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో నిర్మలజ్యోతి సూచించారు. మంగళవారం జూలూరుపాడులో జరిగిన సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రొఫైల్ బ్యాగుల్లో పిల్లలు తయారు చేసిన బొమ్మలు, చిత్రలేఖనం తదితరాలను భద్రపరచాలన్నారు. ప్రతి నెలా ఐదో తేదీన నిర్వహించే ఈసీడీఏ సమావేశంలో పిల్లలు సాధించిన అభివృద్ధి, నైపుణ్యాలను వారి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అంగన్‌వాడీల పరిధిలోని లబ్ధిదారులకు నిర్దేశిత మెనూ ప్రకారం భోజన పదార్థాలను అందించాలని ఆమె కోరారు. విధుల నిర్వాహణలో అలసత్వం వహించిన అంగన్‌వాడీ టీచర్లను ఉపేక్షించమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జూలూరుపాడు సెక్టార్ సూపర్ వైజర్ నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు సీతామహాలక్ష్మీ, మణి, ఝాన్సీ, ఆదిలక్ష్మీ, సుభద్ర, టి.లక్ష్మీ, విజయ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నిర్మలజ్యోతి

అధ్వానంగా పాఠశాల ప్రాంగణం

- అంతా బురదమయం
- చెమ్మపట్టిన గోడలు
- పట్టని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు


పాకురుపట్టి చెమ్మగిల్లిన పాఠశాల భవనం


తరగతి గదుల వద్ద నిలిచిన బురద

లక్ష్మీదేవిపల్లి: లక్ష్మీదేవిపల్లి పంచాయతీలోని ప్రశాంతినగర్ ప్రాథమిక పాఠశాల సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. 68మంది విద్యనభ్యసిస్తున్న ఈ పాఠశాల ప్రాంగణం బురదనీటితో కంపుకొడుతోంది. తరగతి గదులు నీటిచెమ్మతో దోమలకు ఆవాసాలుగా మారాయి. పాఠశాలకు చుట్టూ ప్రహరీ లేదు. గదులకు కిటికీలు సరిగా లేవు. చుట్టూ అడవిని తలపించే పిచ్చి మొక్కలు పరిసరాలు భయంగొలిపేలా ఉన్నాయి. లోతట్టులో ఉండటంతో వర్షం వస్తే ఆప్రాంగణం చెరువును తలపిస్తోంది. అధికారులు స్పందించి పాఠశాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


పాఠశాలలో బురదలో ఉన్న నీటితొట్టి వద్ద పేట్లు శుభ్రం చేస్తున్న చిన్నారులు

తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా నూతన కమిటీ ఎన్నిక

కొత్తగూడెం టౌన్: సీపీఐ అనుబంధ తెలంగాణ గిరిజన సమాఖ్య జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది. మంగళవారం శేషగిరి భవన్‌లో ఏర్పాటైన సమాఖ్య నూతనకౌన్సిల్ తొలి సమావేశంలో టీజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షులు పూనెం శ్రీనివాస్ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బాణోత్ వెంకట్, ఉపాధ్యక్షులుగా భూక్యా దస్రు, వర్స గౌరయ్య, పాయం కామరాజు, సబ్కా నాగేశ్వరరావు, సపావట్ రవి, ప్రధాన కార్యదర్శిగా కాక మహేష్, సహాయ కార్యదర్శులుగా పాలెం సత్య నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గుగులోత్ రాంచందర్, కోశాధికారిగా పూనెం సుజాత ఎన్నికయ్యారు.


కొత్తగూడెం చిన్నబజారులో ఏర్పాటు చేసిన మట్టివిగ్రహం


లక్ష్మీదేవిపల్లి పంచాయతీ సర్వజ్ఞచండీపీఠంలో..


లక్ష్మీదేవిపల్లి పంచాయతీ ప్రశాంతనగర్‌లో..


బొడ్రాయికాలనీ వద్ద..


పాల్వంచ: గట్టాయగూడెంలో మండపంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

మట్టి గణపతికి మహాపూజలు

- పర్యావరణ పరిరక్షణలో స్ఫూర్తిగా నిలుస్తున్న లక్ష్మీదేవిపల్లి యువకులు

కొత్తగూడెం సాంస్కృతికం: డివిజన్ వ్యాప్తంగా ఈ ఏడాది గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మట్టిగణపతి విగ్రహాల సంఖ్య భారీగా పెరిగింది. పర్యావరణానికి విఘాతం కల్గించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలకు స్వస్తి పలికి విభిన్నరూపాల్లో మండపాల్లో కొలువుదీరిన మట్టి గణపయ్యను భక్తులు మదినిండా కొలుస్తున్నారు. ప్రధానంగా యువకులు ఈ మట్టివిగ్రహాలను ఏర్పాటుచేసి ఉత్సవాలను నిర్వహించడం పట్ల పర్యావరణ ప్రేమికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో అధిక సంఖ్యలో మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసిన యువకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. లేపాక్షిరోడ్‌లోని విజయవిఘ్నేశ్వర యూత్ ఏర్పాటుచేసిన ఉత్సవ మండపంలపో 12అడుగుల మట్టివిగ్రహం ఆకట్టుకుంటోంది. కూలీలైన్, చిన్నబజార్, పంచాయతీలోని శ్రీనగర్‌లోని కాలనీ-శ్రీచండీసర్వజ్ఞపీఠం, ప్రశాంతినగర్‌లో గ్రీన్‌ల్యాంగ్‌యూత్, ఫ్రెండ్స్‌యూత్, పాలకేంద్రం సమీపంలోని బొడ్డురాయి వద్ద యువకులు ఏర్పాటుచేసిన మండపాల్లో మట్టివిగ్రహాలే కొలువుదీరాయి.

పాల్వంచ టౌన్: పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలలో గణనాథులకు పూజలు కొనసాగుతున్నాయి. గట్టాయిగూడెం, నటరాజ్ సెంటర్, బొల్లోరుగూడెం, శాస్త్రీ రోడ్డు , పోస్టాఫీస్ సెంటర్, కాంట్రాక్టర్స్ కాలనీ, రాహుల్ గాంధీ నగర్, కేటీపీఎస్ కాలనీ, బాపూజీ నగర్, బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, రాంనగర్, దమ్మపేట సెంటర్, కేఎస్‌పీ రోడ్, పాత పాల్వంచ, నవభారత్, జయమ్మ, వనమా, ఇందిరా, హమాలీ కాలనీలతోపాటు పలు ప్రాంతాల్లో నెలకొల్పిన మండపాలలో భక్తులు పెద్ద ఎత్తున గణేశుని దర్శించి పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆయా మండపాల కమిటీలు ఏర్పాటు చేశాయి.

ఇంజనీర్ల దీక్షలు ప్రారంభం

కేటీపీఎస్(పాల్వంచ): జెన్కోలో ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఇంజనీర్లనుకొనసాగించాలని కేటీపీఎస్ ఎదుట తెలంగాణ జెన్కో పవర్ ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. పనిచేకుండానే వేతనాలు ఇస్తున్న ఇంజనీర్లను తక్షణమే వారి సొంత ప్రాంతాలకు పంపించాలని సంఘ రీజియన్ అధ్యక్షుడు తుంకోజు బ్రహ్మాజీ డిమాండ్ చేశారు. కోర్టు కేసుల పేరిట తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘాలు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని పీవీ రావు హితవు పలికారు. మొదటి రోజు దీక్షల్లో ఉమామహేశ్వరావు, బాలయ్య, శ్రీకాంత్, యాఖూబ్‌లు కూర్చున్నారు. ఆందోళన కార్యక్రమంలో నాయకులు సతీష్, భాస్కర్, సుకుమార్, మధుబాబు, ప్రకాష్, శ్రీనిధి, నరేందర్, శరత్‌కుమార్, కోటేశ్వరావు పాల్గొన్నారు.

ఆలయాల సందర్శనలో ఎన్నికల కమిషనర్

- పెద్దమ్మతల్లి, రామయ్యకు పూజలు
- మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే


భజనమందిరం రామాలయంలో..


పెద్దమ్మతల్లి ఆలయంలో..


కమిషనర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

పాల్వంచ రూరల్: పెద్దమ్మతల్లి ఆలయంలో రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నాగిరెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఎమ్మెల్యే జలగం, దేవస్థానం అధికారులు సాదర స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను అందచేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేశారు. దేవస్థాన అభివృద్ధిపై ఎమ్మెల్య వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కోడి వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

రామాలయం సందర్శన

పాల్వంచ టౌన్ : రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి నాగిరెడ్డి పాల్వంచ భజన మందిర రామాలయాన్ని ఎమ్మెల్యేతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు ఆనంద్ కుమారాచార్యులు, ఆలయ కమిటీ పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదం, తీసుకున్న తర్వాత ఆలయంలో కొంత సేపు వేచి ఉన్నారు. ఆలయ నిర్మాణం తదితర అంశాలను ఎమ్మెల్యే జలగం ఆయనకు వివరించారు. ఇంకా నిర్మాణంలో ప్రాకారాలు తదితర పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆలయాన్ని మొత్తం పరిశీలించిన ఆయన నిర్మాణం చాలా బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ రజనీ కుమారి, చైర్మన్ కొత్త వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ నాయకులు ఐత గంగాధర్ పాల్గొన్నారు.

సత్కరించిన ఎమ్మెల్యే

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: కొత్తగూడెం సింగరేణి అతిథిగృహానికి మంగళవారం చేరుకున్న తెలంగాణ ఎన్నికల కమిషనర్ వి. నాగిరెడ్డిని ఎమ్మెల్యే జలగం వెంకటరావు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాతో సత్కరించారు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని
రెండు గ్రామాల లబ్ధిదారుల వినతి

జూలూరుపాడు: మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టి ఏడాదిన్నర గడిచినా బిల్లులను చెల్లించకపోవడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమకు త్వరతిగతిన బిల్లులను మంజూరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండలంలోని వినోభానగర్, గురవాగుతండా గ్రామాలకు చెందిన లబ్దిదారులు ఎంపీడీవో బి.భారతిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పులు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేసి బిల్లుల కోసం తరుచూ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నప్పటికి పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. వినోభానగర్‌లో 14 మందికి, గురవాగుతండాలో 13 మంది లబ్దిదారులకు బిల్లులు అందాల్సి ఉందని, బిల్లులను సకాలంలో చెల్లించే విధంగా అదికారులు చూడాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు గంగావత్ లక్ష్మణ్, ఆంగోత్ రాములు, గొల్లపుడి సత్యనారాయణ, గంగావత్ లింగా తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే బలోపేతం చేయండి

- సంఘం నాయకుడు రాం నారాయణ

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: టీయూడబ్ల్యూజే (ఐజేయూ)ని జిల్లాలో మరింత బలోపేతం చేయాలని, సభ్యత్వాలను వెంటనే నమోదు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నాయకుడు రాంనారాయణ విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీయూడబ్ల్యూజేకీ ఎంతో సహాకరిస్తు రాష్ట్ర కమిటీ పిలుపును పురస్కరించుకుని అయా సమస్యలపై పెద్దఎత్తున పోరాటాలు చేసిన చరిత్ర జిల్లా జర్నలిస్టులకు ఉందన్నారు. కొత్తగూడెంలో సెప్టెంబర్‌లో జరిగే టీయూడబ్ల్యూజే మహాసభను విజయవంతం చేసేందుకు ముందుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఇందుకోసం ఐదు నియోజకవర్గాలకు బాధ్యులను నియమించారు. సభ్యత్వ నమోదు, మహాసభ ఏర్పాట్లపై తాత్కాలికంగా వారికి బాధ్యతలు అప్పగించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి వేర్వేరుగా అడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రింట్ కన్వీనర్‌గా జునుమాల రమేష్‌ను, ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ కన్వీనర్‌గా మందా రాజేష్‌ను నియమించారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు ఎన్. వెంకటరావు, దుద్దుకూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాం నారాయణ

365 రోజులు 24గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో....
ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనలు కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
K.Veera Babu (Kothagudem) 99854 01698
K.Raja (Kothagudem) 99854 00885
CH. SRINIVASA RAO (BHADRACHALAM) 99854 11347

రేపు లచ్చగూడెంలో మంత్రుల పర్యటన

ఇల్లెందురూరల్: మండలంలోని లచ్చగూడెంలో గురువారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జోగురామన్న పర్యటించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో కనకదుర్గ తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. హరితహారంలో భాగంగా గ్రామంలో లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఆనందో బ్రహ్మ
లలిత్ కళామందిర్	- జయ జానకి నాయక
శ్రీ సీతారామ	- అర్జున్‌రెడ్డి

రహదారికి మోక్షమెన్నడో?

- అధ్వానంగా ఆంజనేయపురం రోడ్డు
- చినుకు పడితే చిత్తడే
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు




అధ్వానంగా ఆంజనేయపురం రహదారి

ఇల్లెందురూరల్: నిత్యం వందలాది మంది రైతులు, విద్యార్థులు నడిచే బాట చినుకు పడితే చిత్తడిగా మారుతుంది. దీంతో ఆ రహదారిలో నడవాలంటే నరక యాతనే. మోటార్ సైకిళ్లు, ఆటోలు సైతం ముందుకు కదలక ఇబ్బందులు పడటం సర్వసాధారణమైంది. ఇల్లెందు మండలం ముకుందాపురం సెంటర్ నుంచి ఆంజనేయపురం, లచ్చగూడెం, మామిడిగుండాలకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా మారడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోజూ నరకయాతన అనుభవిస్తున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లచ్చగూడెం, కొమ్ముగూడెం, వేపలగడ్డ, ఆంజనేయపురం తదితర గ్రామాల నుంచి విద్యార్థులు ముకుందాపురం హైస్కూల్‌కు రోజూ వస్తూ అవస్థలు పడుతున్నారు. రోడ్డుపై బురద చేరడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు కదలలేక ఇబ్బందులుపడటం ప్రతిరోజు సర్వసాధారణమైంది. గతంలో రోడ్డు నిర్మాంచాలని స్థానిక ప్రజలు ఆందోళన నిర్వహించినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆయాగ్రామాల ప్రజలు వాపోతున్నారు. స్థానిక ఎంపీకి, ఎమ్మెల్యేకు మంత్రులకు సైతం వినతి పత్రాలు అందజేశామని వారు తెలిపారు. వారు రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చి నేటి వరకు నెరవేర్చలేదని ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



నిత్యం ఇదే దుస్థితి

అడుగేయలేని దుస్థితి

టేకులపల్లి: మండలంలోని బిల్లుడుతండా గ్రామంలో వర్షాలకు అంతర్గత రహదారులు బురదమయంగా మారాయి. గ్రామంలోని ప్రజలు బురదలోనే నడకయాతనకు గురవుతున్నారు. మండలంలోని అనేక గిరిజన తండాలు, గిరిజన గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదమయంగా మారాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే గ్రామాల్లో అంతర్గత రహదారులకు మోక్షం కలిగించాలని వారు కోరుతున్నారు.



బిల్లుతండాలో ఇదీ పరిస్థితి

ఇల్లెందు మునిసిపల్ కమిషనర్‌కు పదోన్నతి

ఇల్లెందుటౌన్: ఇల్లెందు మునిసిపల్ కమిషనర్ ఎం. రవిబాబుకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఈ మేరకు మంగళవారం మునిసిపల్ సీడీఎంఏ ఆదేశాలు జారీ చేశారు. గ్రేడ్-3 కమిషనర్‌గా ఉన్న రవిబాబును గ్రేడ్-2 కమిషనర్‌గా పదోన్నతి కల్పించింది. కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని వెల్లడించారు. కాగా కమిషనర్‌కు పదోన్నతి రావడం పట్ల చైర్‌పర్సన్ మడరతమా, వైస్‌చైర్మన్ బానశ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు మడతవెంకట్‌గౌడ్, కౌన్సిలర్లు హర్షం వ్యక్తం చేశారు.



రవిబాబు

భోజన పథకాన్ని సక్రమంగా అమలుచేయాలి

డీఈవో హయగ్రీవాచారి

ఇల్లెందురూరల్: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకాన్ని సక్రమంగా అమలు జరిపే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి హయగ్రీవాచారి కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నభోజన పథకం మెనూ సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. అదే విధంగా పాఠశాలలో విద్యార్థుల హాజరుశాతం పెరిగే విధంగా కృషి చేయాలని, ఉత్తీర్ణత శాతం పెంచాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖాధికారి పిల్లి శ్రీనివాసరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హయగ్రీవాచారి

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

- విద్యార్థి సంఘాల డిమాండ్

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని సుదిమళ్ల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ దుమ్మాకొట్టడంతోపాటు మద్యం వ్యాపారాలు నిర్వహిస్తున్నాడని విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ, సంఘాల నాయకులు పృథ్వీ, హరికృష్ణ, సాంబ, హరీష్ మాట్లాడారు. వ్యాపారాల మీద దృష్టిసారిస్తూ కళాశాల విధులకు నిత్యం గైర్హాజరవుతున్న ప్రిన్సిపాల్‌పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా రెండు జిల్లాల డీసీవోగా ఉన్న బాధ్యతలు తొలగించాలని కోరారు. కళాశాలలో అడ్మీషన్లతోపాటు రెండు జిల్లాల వ్యాప్తంగా టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను అక్రమంగా భర్తీ చేస్తూ ఎటువంటి నోటిపికేషన్లు లేకుండా నియామకాలు చేయడం సరికాదన్నారు. పాఠశాలల విద్యార్థులకు భోజనంలో మెనూ సైతం పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గుమ్మడి సందీప్, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు

- ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు

ఇల్లెందుటౌన్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు రుణాలు అందించేందుకు మంగళవారం ఇల్లెందు మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు పట్టణంలోని వివిధ వార్డుల నుంచి రుణాల కోసం దరఖాస్తు చేసిన సుమారు 200 మంది తరలివచ్చారు. ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంక్, ఏపీజీవీబీ, డీసీసీ బ్యాంకుల ప్రతినిధులు హాజరై కేటాయించిన లక్ష్యాల మేరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అయితే కొన్ని బ్యాంకుల ప్రతినిధులు సకాలంలో హాజరుకాలేదు. దీంతో నిరుద్యోగులు సదరు బ్యాంక్ అధికారికోసం ఎదురుచూశారు. ఎక్కువగా ఎస్‌బీఐ ఇల్లెందు బ్రాంచ్ పరిధిలో భారీగా నిరుద్యోగ యువకులు హాజరయ్యారు. గతంలో 29 యూనిట్లకు మంజూరై రుణాలు పొందనివారు కూడా ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కొంత మంది యువకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినప్పటికీ వారి పేర్లు మునిసిపాలిటీ లిస్ట్‌లో లేకపోవడంతో కొద్ది సమయం గందరగోళం నెలకొంది. పేర్లు లేని అభ్యర్థులు ఆందోళన చెందారు. అయితే వారిని కూడా ఇంటర్వ్యూలకు అనుమతించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ రుణాల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని వెల్లడించారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

ఒకటిన కొత్తగూడెంలో సదరం శిబిరం

ఇల్లెందురూరల్: కొత్తగూడెంలో సెప్టెంబరు ఒకటిన ప్రభుత్వ వైద్యశాలలో సదరం క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం కామిశెట్టి దుర్గారావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో సదరం శిబిరానికి హాజరుకాని వికలాంగులు ఈ క్యాంప్‌కు హాజరు కావాలని కోరారు. సదరం క్యాంప్‌నకు హాజరయ్యేవారు స్థానిక ఐకేపీ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకొని టోకెన్ తీసుకోవాలని తెలిపారు. సదరం క్యాంప్ సర్టిఫికెట్ ఉన్న వికలాంగులకు ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరు చేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గణనాథులకు ఘన పూజలు

ఇల్లెందుటౌన్: వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మంగళవారం ఐదో రోజు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపాల వద్ద అన్నదానాలు నిర్వహించారు. పట్టణంలోని ఎల్‌బీఎస్‌నగర్, రెండో వార్డు తదితర ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించారు. ఎల్‌బీఎస్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏటూజెడ్ శ్రీనివాస్, మంగళ్, 22వ వార్డు కౌన్సిలర్ బదావత్ సరోజన, రాంజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో, మండలంలో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని 24 రామాలయం గణేష్ మండపం, నెం. 2 బస్తీ, సుభాష్‌నగర్, కొత్తూరు, వేములవాడ, రాఘబోయినగూడెం, మాణిక్యారం గ్రామాల్లోని గణేష్ ఉత్సవ కమిటీలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు పడిదల నవీన్, మెరుగు కార్తీక్, మునిగంటి శివ, ఉమామహేశ్వర్‌రావు, ఎండీ. నాజిం, శ్రీకాంత్‌రెడ్డి, చింటు పాల్గొన్నారు.




మాణిక్యారం, ఇల్లెందులో అన్నదాన కార్యక్రమాలు

ప్రమాదకరంగా గుంత

- పట్టించుకోని అధికారులు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో ప్రమాదకరంగా గుంత ఏర్పడింది. దీంతో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. మునిసిపల్ పైపులైన్ లీకేజీ కోసం త్రవ్వకాలు చేసి పూర్తిస్థాయిలో గుంత పూడ్చకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే ఈ గుంతలో నీరు నిలిచి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గుంతను తక్షణమే పూడ్చివేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ధ్వంసమైన రోడ్డు